మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

గురువారం 23 జనవరి 2025 పేజీలు 8



ప్రజాపాలన గ్రామ సభలో ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహా

# అర్హులకే సంక్షేమ పథకాలు

**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలనలో భాగంగా నిర్వహించే గ్రామ సభల్లో అర్హులను ఎంపిక చేసి వారికే ఇందిరమ్మ ఇండ్లు,



పెన్షన్లు ఇతర సంక్షేమ పథకాలు వర్తింపజేస్తాము అని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామంత్రి జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా భూత్పూర్ మండలం కొత్త కప్పెట గ్రామంలో బుధవారం జరిగిన ప్రజా పాలన గ్రామ సభలో మంత్రి దామోదర రాజనర్సింహ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని, అర్హత ఉన్న ప్రతి పేద వానికి సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి,జిల్లా ఇంచార్జీ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు.బుధవారం మహబూబ్ నగర్ జిల్లా భూత్పూర్ మండలం కొత్త కప్పెట గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభ లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతం లో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇందిరమ్మ పేరుతో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు తెలిపారు. గతంలో మాదిరిగానే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అధికారం లోకి రాగానే వాగ్దానాలు నెరవేరుస్తూ పోతున్నామని అన్నారు.మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు అర్.టి.సి.బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం,500 రూ లకే గ్యాస్ సిలిండర్ సబ్సిడీ, గృహలక్ష్మి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామ సభల ద్వారా ప్రజల తో మమేకమై ప్రజల సమస్యలు,గ్రామ సమస్యలు తెలుసుకుని, ప్రజలతో చర్చించి నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంటుందని అన్నారు. పార్టీల కతీతంగా అన్ని వర్గాలకు అర్హత ఉన్న వారికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు పెన్షన్‌లు అంద చేస్తామని అన్నారు.గత 5 సంవత్సరాలుగా పెన్షన్ లు,10 సంవత్సరం ల నుండి ఇండ్ల దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం అర్హత ఉన్న నిరు పేదలకు ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి త్వరలో భూమి పూజ చేస్తామని అన్నారు. ఉపాధి హామీ లో 2023-24 సంవత్సరం లో 20 దినాలు పనిచేసిన జాబ్ కార్డ్ కలిగిన భూమి లేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద సంవత్సరం కు 12 వేల రూ.లు అంద చేస్తామని అన్నారు.ప్రజా పాలనలో దరఖాస్తు సమర్పించని వారు కొత్తగా దరఖాస్తు మిగతా 2లో

# వైద్య విద్యా రంగానికి ప్రభుత్వం పెద్దపీట

- వంద పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేసిన మంత్రి దామోదర్ రాజనర్సింహా ఎమ్మెల్యే జిఎంఆర్



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** వైద్య విద్య రంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ. మరియు దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి. అన్నారు.అనంతరం దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా. మంత్రి మాట్లాడుతూ 35.కోట్లతో వంద పడకల ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నాం, సంవత్సరంలో నిర్మాణం పూర్తి చేసి, హాస్పిటల్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని, యాక్సిడెంట్‌లలో గాయపడిన వ్యక్తుల ప్రాణాలు కాపాడేందుకు ప్రతి 30 కిలో మీటర్లకు ఓ ట్రామాకేర్ సెంటర్‌ను ఏర్పాటు చేయబోతున్నమని మిగతా 2లో

# 150 పడకల ఆసుపత్రికి భూమి పూజ చేసిన మంత్రి

- దయాలసిస్ సెంటర్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా





**మక్తల్ మేజర్‌న్యూస్:** ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయమని ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాల ఫలాలను అందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని, పార్టీలు, వర్గాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలకు అర్హులకు అమలు చేస్తామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. నిరుపేదలను కాపాడుకోవాలని తపన తమ ప్రభుత్వానిదన్నారు. బుధవారం మక్తల్ నియోజకవర్గం, మండలంలోని కాచ్‌వార్ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామ సభ కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజల సాధక బాధకాలు, అభిప్రాయాలు తెలుసుకొని వారికి ఏ రకంగా సేవ చేయాలని గ్రామసభలను నిర్వహిస్తున్నామని మంత్రి చెప్పారు. ప్రజలు ఏ దరఖాస్తు ఇచ్చిన తీసుకోవాలని అధికారులకు సూచించారు. రాబోయే కాలంలో ఇల్లు లేని వారందరూ ఇల్లు కట్టుకోవాలన్నారు. మిగతా 2లో

# గుడిపల్లిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తనిఖీ

- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** మండలంలోని గుడిపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలను, వంట గదులను, వంట సామాగ్రిని కలెక్టర్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల ఆరోగ్యం మరియు చదువును మరింత మెరుగుపరచడంలో భాగంగా, కలెక్టర్ కీలక ఆదేశాలు జారీ చేశారు. పాఠశాలల్లో విద్యార్థులకు అందజేస్తున్న వసతులు, మధ్యాహ్న భోజన పథకంలో భోజన నాణ్యత వంటి అంశాల్లో మిగతా 2లో

# నిజమైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి చిన్నారెడ్డి. జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకే అందించాలనేదే ప్రభుత్వం ఉద్దేశమని, కాబట్టి ప్రజలు గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి తెలిపారు. సంక్షేమ పథకాల అమలుకోసం నిర్వహిస్తున్న గ్రామ సభల్లో భాగంగా బుధవారం రెండో రోజు గోపాల్ పేట్ మండలంలోని తాడిపర్తి గ్రామంలో జరిగిన గ్రామ సభకు రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి లు హాజరయ్యారు. గ్రామ సభను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకే అందాలనే ఉద్దేశ్యంతో అధికారులు క్షేత్రస్థాయిలోతిరిగి అర్హులైన వారి జాబితా మిగతా 2లో



## వైద్య విద్యా రంగానికి ప్రభుత్వం పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. దేవరకద్రలోనూ ఓ ట్రామా కేర్ సెంటర్ తో పాటు ప్రతి 30 కిలోమీటర్లకు ఒక డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో దేవరకద్ర, చిన్నచింతకుంటలో డయాలసిస్ సెంటర్ లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మహబూబ్‌నగర్ జనరల్ హాస్పిటల్‌లో కార్డియాలజి, నెఫ్రాలజీ వంటి అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలతో పాటు ఉగాది నాటికి ఎంఆర్ఐ సేవలను అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు. అనంతరం ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి విచ్చేసిన మంత్రికి ధన్యవాదాలు తెలియజేస్తూ అలాగే జానంపేట వద్ద ట్రామా సెంటర్ ను, సీసీ కుంట, పేరూరు ప్రైమరీ హెల్త్ సెంటర్లను కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా మార్చాలని, కౌకుంట్ల మండల మండల కేంద్రంలో హాస్పిటల్‌ను, అంబులెన్స్ ను మంజూరు చేయాలని మంత్రినీ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, అధికారులు, టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి, మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, ఫారుక్, కొండ గోవర్ధన్ రెడ్డి, కొండ అంజన్ కుమార్ రెడ్డి, రాంపండు, గౌనీరాము, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## నిజమైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

(మొదటి పేజీ తరువాయి)

రూపొందించడం జరిగిందన్నారు. ఈ జాబితాలో ఇంకా ఏమైనా మార్పు చేర్పులు, అభ్యంతరాలు ఉన్నాయా అనేది ప్రజల సమక్షంలో పెట్టి ప్రజల అభిప్రాయాలు, సూచనలు తీసుకురావడం జరుగుతుందన్నారు. అనర్హులు ఉంటేవారిని తొలగించడం జరుగుతుంది అన్నారు. గ్రామంలో సాగు యోగ్యం కానీ భూములను రైతు భరోసా నుంచి తొలగించడం జరుగుతుందని, అలాంటివి ఏవైనా ఉంటే గ్రామసభలో తెలియజేయాలని చెప్పారు. పథకాల అమలు విషయంలో ప్రజలు ఎవరూ ఆందోళన చెందవద్దని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, తహసిల్దార్ తిలక్ రెడ్డి, ఎంపిడివో, ఇతర అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకే సంక్షేమ పథకాలు

(మొదటి పేజీ తరువాయి)

చేసుకోవాలని అన్నారు. మంత్రి మాట్లాడి వారు ఏ పథకాలకు అవసరం ఉంది ఏ ఏ పథకాలకు దరఖాస్తు చేసుకున్నారు అడిగి తెలుసుకున్నారు.పలువురు దరఖాస్తు దారులు ఇండ్ల కోసం,వితంతు, వృద్ధాప్య పెన్షన్ లు, రేషన్ కార్డులు కోసం దరఖాస్తు చేశామని,కొందరు కొత్తగా దరఖాస్తు చేసుకుంటున్నామని సభ లో తెలిపారు. దేవరకద్ర శాసన సభ్యులు జి.మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం. భర్త చనిపోతే భార్యకు పెన్షన్ ఇవ్వలేదని,కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన లో సర్పంచ్ తీర్మానం చేసి పంపిస్తే వారం రోజుల్లో పెన్షన్ మంజూరు చేసినట్లు తెలిపారు.వితంతు పెన్షన్ లు ప్రభుత్వం త్వరగా మంజూరు చేస్తుందని అన్నారు. గ్రామం లో 243 మంది రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకున్నారని,193 మంది చూతే పెన్షన్ లకు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు.ఇండ్లు లేని వారికి భర్త చనిపోయిన వారికి ప్రాధాన్యత నిచ్చి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, భూమి లేని ఉపాధి పని చేసిన వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అంద చేస్తామని అన్నారు.గ్రామ సభ రాజకీయ వేదిక కాదని, ప్రభుత్వం చేసిన పనులు,సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తున్నట్లు తెలిపారు. మహిళా సంఘాలకు పాఠశాల యూనిఫాం కుట్టు పనులు,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాల రిపేర్ పనులు మహిళా సంఘాలకు అప్పగించినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ దరఖాస్తు దారుల జాబితాలో పేరు లేని వారు గ్రామ సభలో నాలుగు పథకాలకు ఏర్పాటు చేసిన కౌంటర్‌లలో దరఖాస్తు చేసుకోవాలని,వీటిని పరిశీలించి అర్హత ఉన్న వారికి మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,అర్.డి. ఓ నవీన్,నియోజక వర్గ ప్రత్యేక అధికారి డి.ఎఫ్. ఓ సత్య నారాయణ,మండల ప్రత్యేక అధికారి వేణు గోపాల్,డి.అర్.డి. ఓ నర్సింహులు,గృహ నిర్మాణ పి.డి.వైద్యం భాస్కర్,మండల,గ్రామ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గుడిపల్లిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తనిఖీ

(మొదటి పేజీ తరువాయి)

ఎలాంటి లోపాలు లేకుండా ఉండాలని ప్రత్యేకంగా తెలిపారు. వంటగది పరిశుభ్రత విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోజువారీ మెనూ పకడ్బందీగా అమలుచేయాలని కలెక్టర్ సూచించారు. మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందించబడే ఆహారం వివిధ పోషక పదార్థాలతో కూడినదిగా ఉండాలని ఉపాధ్యాయులు, అధికారులు, మరియు మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు ఈ ఆదేశాలను పాటించి విద్యార్థుల సంక్షేమానికి కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగు నీరు ఇవ్వాలని సూచించారు. పదో తరగతి సిలబస్ ఏ స్థాయిలో జరుగుతున్నదని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు సూచించారు.

# లంబాడి సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇవ్వకుంటే ఆందోళన తీవ్రం

### - గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీందర్ నాయక్

### - ఎంపీ డీకే అరుణ, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ప్రజా సంఘాల సంఘీభావం



**పాలమూరు మేజర్ న్యూస్ :** సమాజంలో అన్ని రంగాల్లో వెనుకబడిపోతున్న లంబాడి సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇవ్వకుంటే ఆందోళన తీవ్రం చేస్తామని గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీందర్ నాయక్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యాబినెట్లో లంబాడి సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని టీటీడీ కళ్యాణమండపం ఎదురుగా చేపట్టిన ఒక్కరోజు నిరాహార దీక్షలో ఎంపీ డీ.కే అరుణ, మాజీ మంత్రివి శ్రీనివాస్ గౌడ్ పాల్గొని సంఘీభావం ప్రక తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు రాజకీయ పదవులు కల్పించడంలో నిర్లక్ష్యం చేయడం మంచి పద్ధతి కాదని, మంత్రి పదవి ఇవ్వాలనే న్యాయమైన డిమాండ్ ను రాష్ట్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. అనంతరం జీవీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీందర్ నాయక్ తో పాటు, రాష్ట్ర అధ్యక్షులు జాతీయ కార్యదర్శులు, రాష్ట్ర జిల్లా,నాయకులు రాజేష్ రమేష్ నాయకులు పాల్గొని మాట్లాడారు. తెలంగాణ మాల మహానాడు నాయకులు మంత్రి నరసింహ, కంచిమి గోపాల్, సుశ్రుత ప్రజా వైద్యశాల డాక్టర్ మధుసూదన్ రెడ్డి సంఘీభావం తెలిపారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో గిరిజన బాలికల కళాశాల వసతి గృహాలకు సొంతభవనాలు లేనందున విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే సొంత భవనాలు ఏర్పాటు చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థుల స్కాలర్షిపను విడుదల చేయకపోవడం బాధాకరమన్నారు. గిరిజనుల ఆరాధ్య దైవం సంతు శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఫిబ్రవరి 15 తేదీని జాతీయ సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. బంజారా బిడ్డలు మాట్లాడే గోర్ బోలి భాషను భారత రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో చేర్చాలని కోరారు. తండాలను రెవెన్యూ పంచాయతీలుగా గుర్తించాలని, ప్రతి గ్రామ పంచాయతీకి 5 కోట్ల రూపాయల నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. బంజారాలకు జాతీయస్థాయి ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం బంజారాలకు 10 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ విడుదల చేసిన జీవో 33ను వెంటనే అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో జాతీయ నాయకులు వెంకట్ బంజారా, డాన్ శీను, లోకేష్ నాయక్, ప్రతాప్ నాయక్, పుర్య నాయక్, లక్ష్మణ్ నాయక్, గోపాల్ నాయక్, రాజేందర్ నాయక్, మోతిలాల్ నాయక్, చత్రపతి, గోపి నాయక్, రమేష్ నాయక్, రాములు నాయక్ చంద్ర నాయక్ దేవజ నాయక్, డిపిఆర్ నాయక్ పాల్గొన్నారు.

## జిల్లా ప్రాథమిక పాఠశాలను అకాస్మికంగా తనిఖీ చేసిన నర్సింగ్ రావు



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ నర్సింగ రావు జిల్లా ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి నారు. ఈ సందర్భంగా ఎండిఎం సరుకులు, బియ్యము నిలువ ఉంచిన రూమ్‌లను పరిశీలించినారు, మధ్యాహన్న భోజనము నిర్వహణ గురించి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నాణ్యతగా చేయాలని వంటవారికి చెప్పడం జరిగింది పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షలు సమీపిస్తుందన్నవల్ల తరగతి గదిలో విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించడం జరిగింది బాగా చదివి 100% పాస్ కావాలని సూచనలు ఇవ్వడం జరిగింది ఉపాధ్యాయులను సమావేశపరిచి ఈ సంవత్సరము 10వ తరగతి లో ఉత్తమ ఫలితల కొరకు నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలు గురించి అడిగి తెలుసుకున్నారు సంతృప్తి వ్యక్తం చేసినారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రాఘవేంద్ర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నర్వ ఆసుపత్రిని సందర్శించిన మంత్రి - ముప్పై పడకల ఆసుపత్రి కావాలని మంత్రికి వినతి





**నర్వ మేజర్ న్యూస్:** ఆసుపత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని మంచి వైద్యాన్ని ఆందించాలని రాష్ట్రవైద్య ఆరోగ్య శాఖా మంత్రి దామోదర రాజ నరసింహ్మ అధికారులను ఆదేశించారు. బుదవారం మక్తల్ నియోజక పర్యటలో బాగంగ దారిలో ఉన్న నర్వ నర్వ మండల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని సాయంత్రం ఐదు పది నిమిశాల నుండి అరగంట వరకు ఆసుపతిని సందరించారు. ఈసందర్భంగ ఆసుపత్రి పరిసరాలను చూస్తూ ఇదంతా చెత్త చెదారం ఉండకుండా నీటుగా ఉంచాలని జిల్లా వైద్య అధికారి సౌభాగ్య లక్ష్మిని ఆదేశించారు. అనంతరం ఆసుపత్రిలోని పడకలను, రక్త పరీక్షల ల్యాబ్ లో ఎన్ని రకాల రక్త పరీక్షలు చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్, కృష్ణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డిలు నర్వకు 30 పడకల ఆసుపత్రిని మంజూరు చేయాలని మంత్రికి వినతి పత్రాన్ని అందజేశారు. మినిస్టర్ జిల్లా వైద్య అధికారితో మాట్లాడుతూ, ఈ చుట్టుపక్కల గ్రామాలలో ఆస్పత్రులు ఉన్నాయా ఎంత దూరం అవుతుంది మ్యాపు ఏసి నాకు పంపించాలని ఆదేశించారు. అంతకంటే ముందు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో పాటు మంత్రివర్యులను శాలువాలతో సన్మానించి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి వెంకటరమణ, డీఎస్పీ రంగయ్య, ఎంపీడీవో శ్రీనివాసులు, తాసిల్దార్ మల్లారెడ్డి, కాంగ్రెస్ నాయకులు పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు శరణప్ప, రవీందర్ రెడ్డి, వివేకవర్ధన్ రెడ్డి, జనార్దన్ గౌడ్, వెంకటరెడ్డి, బీసం రవికుమార్, అయ్యన్న, ఆంజనేయ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## 150 పడకల ఆసుపత్రికి భూమి పూజ చేసిన మంత్రి

(మొదటి పేజీ తరువాయి)

అంతకు ముందు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పట్టణ కేంద్రంలోని పడమటి ఆంజనేయస్వామి దర్శించుకుని ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరితో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ అర్చకులు మంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వంద పడకల ఆసుపత్రిలేని మక్తల్‌లో ఈ రోజు 150 పడకల ఆసుపత్రికి భూమిపూజ చేశామని ఏడాదిలోపు పూర్తవుతుందన్నారు. అనంతరం పట్టణ కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్‌ను మంత్రి ప్రారంభించారు. మండలానికో అంబులెన్స్ మక్తల్ నియోజకవర్గంకు ఇచ్చామన్నారు. ఎన్నికల అప్పుడే పార్టీలు, వర్గాలని ఇప్పుడు ప్రతి నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంత యువతుల కోసం మక్తల్ లో నర్సింగ్ కాలేజ్ ను మంజూరు చేశామన్నారు. సభలో జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ మాట్లాడుతూ ఈనెల 21 నుంచి 24 వరకు జిల్లాలోని ప్రతి గ్రామంలో, మున్సిపాలిటీ ల్లోని ప్రతి వార్డులో గ్రామ/ వార్డు సభలు నిర్వహిస్తున్నామని, ఒకరోజు ముందే ప్రకటించి సభలు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి మండలానికి 4 బృందాలను ఏర్పాటు చేసి గ్రామసభలను పర్యవేక్షి%శీ%ప చేస్తున్నామన్నారు. ప్రభుత్వం అమలు చేయబోయే నాలుగు పథకాల కు వెరిఫికేషన్ చేసి వివరాలు తీసుకోవడం జరిగిందన్నారు. గతేడాది డిసెంబర్లోనే ఇందిరమ్మ ఇండ్ల కోసం యాప్ ద్వారా దరఖాస్తుదారుల వివరాలు సేకరించినట్లు తెలిపారు. జాబితాలో పేర్లు లేని వారు మళ్లీ గ్రామసభ, ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి మాట్లాడుతూ గతంలో గ్రామ సభలు నిర్వహించలేని దుస్థితి ఉండేదని, ఇప్పుడు ఏకంగా మంత్రిని ఆహ్వానించి, జిల్లా కలెక్టర్, ఎస్పీ పిలిచి గ్రామసభ నిర్వహిస్తున్నామని చెప్పారు. కాచ్ వార్ గ్రామానికి గత ఏడాది పాలన లో ప్రభుత్వం నుంచి అందిన సంక్షేమ పథకాల జాబితాను గణాంకాలతో ఎమ్మెల్యే సభలో వివరించారు. కొడంగల్, నారాయణపేట నియోజకవర్గాల కంటే మక్తల్ నియోజకవర్గంలో అత్యధికంగా రూ. 3.41 కోట్ల రైతు రుణమాఫీ జరిగిందని చెప్పారు. గ్రామానికి పంచాయతీ భవనాన్ని నిర్మించి ఇస్తామన్నారు. జాబితాలో పేర్లు లేని వారు నిరాశ చెందవద్దని, గ్రామంలో వందకు వంద శాతం ప్రతి పేదవాడికి రేషన్ కార్డు అందజేస్తామన్నారు. కాచ్‌వార్‌కి పెద్ద ఎత్తున ఇల్లు ఇస్తాం అన్నారు. గ్రామ యువత, కార్యకర్తలు ఇందిరమ్మ కమిటీల ద్వారా అర్హులందరికీ పథకాలను వర్తింప చేయాలన్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి కలెక్టర్ అనుమతితో రేషన్ దుకాణాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. త్వరలో మక్తల్‌కు కోర్టు వస్తుందని, డిగ్రీ కాలేజ్ ఏర్పాటయిందని తెలిపారు. వచ్చే నాలుగు సంవత్సరాలలో మక్తల్ రాతను మారుస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కాగా అంతకు ముందు రాష్ట్ర వైద్యరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరితో కలిసి మక్తల్ శివారులోని 916/2,917/2 సర్వే నంబర్ భూమిలో 150 పడకల ఆసుపత్రి నిర్మాణానికి భూమి పూజ చేశారు. అంతకు ముందు మంత్రికి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ యోగేష్ గౌతమ్, రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలమ్ పుష్ప గుచ్చాలిచ్చి స్వాగతం పలికారు. అనంతరం మంత్రి మక్తల్‌లోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో కొత్తగా మంజూరైన డయాలసిస్ సెంటర్‌ను ఎమ్మెల్యే శ్రీహరితో కలిసి ప్రారంభించి, డయాలసిస్ వ్యాధితో చికిత్సకు వచ్చిన రోగులను ఆత్మీయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్, డీజీఎంఐడిసి చీఫ్ ఇంజనీర్ దేవేందర్ కుమార్, ఎస్.ఈ. సురేందర్ రెడ్డి, ఈ ఈ జైపాల్ రెడ్డి, డీ.ఈ. కృష్ణమూర్తి, ఆర్డిఓ రాం చందర్ నాయక్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సౌభాగ్య లక్ష్మి, మక్తల్ ఆస్పత్రి సమన్వయకర్త డాక్టర్ మల్లికార్జున్, తహసిల్దార్ సతీష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ భోగి శ్వర్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు : పరిగి ఎమ్మెల్యే టిఆర్ఆర్



**గండీడ్ మేజర్ న్యూస్:** గండీడ్ మండలం పెద్దవార్వాల్ గ్రామంలో బుధవారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా అధికారులు కృషి చేయాలని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఆరోగ్యశ్రీ 10 లక్షలకు పెంపు, గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్లను ఇప్పటికే అమలు చేస్తున్నారు.జనవరి 26 నుండి కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా,రైతు భరోసా పథకాలకు ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారితో పాటు, దరఖాస్తు చేసుకొని వారి నుండి దరఖాస్తుల స్వీకరించి అర్హులైన ప్రతి ఒక్కరికి జనవరి 26 నుండి సంక్షేమ పథకాలను అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దేవన్న,పిసిసి సభ్యులు నరసింహారావు,గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ బాలస్వామి, వెన్న చేడ్ మాజీ సర్పంచులు అనంత లక్ష్మారెడ్డి,పుల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆశి రెడ్డి,పులిందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కారుకొండలో అభివృద్ధి పనులు ప్రారంభించిన మాజీ డిసిసి అధికార ప్రతినిధి దుష్యంత్ రెడ్డి



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని కారుకొండ గ్రామం అభివృద్ధిలో భాగంగా పలు పనులను ప్రారంభించిన మాజీ డిసిసి అధికార ప్రతినిధి, నవాబుపేట్ కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జ్ జనంపల్లి దుష్యంత్ రెడ్డి, బుధవారం ఆయన కారుకొండ గ్రామంలో పర్యటించి పాఠశాల అదనపు గదుల నిర్మాణ పనులు, అండర్ డ్రైనేజ్ పనులను ప్రారంభించారు,ఈ కార్యక్రమంలో మండలం మార్కెట్ కమిటీ చైర్మన్ హరలింగం,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు భూపాల్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ నరసింహులు,మార్కెట్ రుద్రారం వెంకటేష్ యాదవ్, మండల యువత అధ్యక్షులు నీలకంఠ,కొల్లి నర్సింలు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, రాములు, రవీందర్, పోమాల్ నరేష్,లోకిరేవు సురేందర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న గ్రామసభలు




**నవాబుపేట్ మేజర్ న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలనలో భాగంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల లబ్ధిదారుల ఎంపికపై ఈనెల 21నుండి24వరకు గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుంది. బుధవారం మండల పరిధిలోని పలు గ్రామాలలో పలు గ్రామాలలో గ్రామ సభలు జరిగాయి, పోమాల్‌లో జరిగిన గ్రామసభకు స్పెషల్ ఆఫీసర్ రామచంద్రయ్య, తహసిల్దార్ శ్రీనివాస్, ఎస్సై విక్రమ్, మార్కెట్ కమిటీ చైర్మన్ హరలింగం, మాజీ సర్పంచ్ కృష్ణయ్య, నాయకులు సదాశివరెడ్డి, రమేష్ గౌడ్,శ్రీహరి, నరేష్, ప్రేమ్ చంద్, నరసింహులు, లక్ష్మణ్ ఆంజనేయులు, పాల్గొనగా దాయపంతులపల్లిలో స్పెషల్ ఆఫీసర్‌శంకరాచారి, డిటిగాయత్రి,నాయకులుగండుచెన్నయ్య పాల్గొన్నారు.

## ఆస్ట్రేలియాలో కాంగ్రెస్ నాయకులకు సన్మానం



**జడ్చర్ల మేజర్ న్యూస్:** ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా బ్రిస్బేన్ నగరానికి చేరుకున్న పలువురు కాంగ్రెస్ నాయకులను జడ్చర్ల వాసి, ఆస్ట్రేలియా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు (ఐఓసి) మన్నెం రాజశేఖర్ రెడ్డి బుధవారం సన్మానించారు. తెలంగాణ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, ఎస్ఏపి చైర్మన్ శివ సేనరెడ్డి, ఫహీముద్దీన్ ఖురేశిలను మర్యాదపూర్వకంగా ఆహ్వానించి కండువాలతో సన్మానించినట్లుగా రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.

# కాంగ్రెస్ హయాంలోనే పేదలకు పథకాలు

- బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఒక్క ఇల్లు, రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు
- లక్ష్మారెడ్డి కమీషన్ల కక్కుర్తితో జడ్చర్ల ముడా నిధులు దారిమళ్లాయి
- పథకాల మంజూరులో పార్టీలను కాదు పేదరికాన్ని చూస్తాం - జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి





**జడ్చర్ల, మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని మెజారిటీ నిరుపేదలకు రేషన్ కార్డులు, సొంత ఇండ్లను మంజూరు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వాల హయం లోనే అని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. బుధవారం జడ్చర్ల నియోజకవర్గం లోని రాజాపూర్ జడ్చర్ల బాలనగర్ మండలాల్లో నిర్వహించిన గ్రామసభల్లో ఆయన పాల్గొని మాట్లా డారు. టీఆర్ఎస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు పేదలకు ఎప్పుడూ మేలు చేయలేదని ఒక్క ఇల్లు, రేషన్ కార్డులను కూడా మంజూరు చేయలేదని విమర్శించారు. జడ్చర్ల ప్రాంత అభివృద్ధికి ముడా నుంచి రావాల్సిన రూ.30 కోట్లు మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కమీషన్ల కక్కుర్తి కారణంగా ఇతర ప్రాంతాలకు దారి మల్లాయని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో 2004 నుంచి 2014 వరకూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ హయాంలోనే పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు వచ్చాయని చెప్పారు. 2014 నుంచి పదేళ్ల పాటు అధికారంలో ఉన్న టీఆర్ఎస్, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేదలకు ఒక్క ఇల్లుగానీ, కొత్త రేషన్ కార్డుగానీ రాలేదని విమర్శించారు. ప్రస్తుతం తమ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం హయాంలోనే ఇళ్లు, రేషన్ కార్డులు ఇస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం జడ్చర్ల నియోజకవర్గానికి 3500 ఇళ్లు మంజూరయ్యాయని, అర్హులైన పేదలకు రాబోవు నాలుగేళ్లలో ఇళ్లు వస్తాయన్నాయని వివరించారు. ముడా సంస్థకు గతంలో జడ్చర్ల నియోజకవర్గం నుంచి రూ.30 కోట్ల ఆదాయం వచ్చిందని, ఇందులో రూ.6 కోట్లు కేతిరెడ్డిపల్లి గ్రామం నుంచే వచ్చాయని వెల్లడించారు. నిబంధనల ప్రకారంగా ఈ మొత్తం నిధులను జడ్చర్ల నియోజకవర్గం అభివృద్ధికి కేటాయించాల్సి ఉండగా మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కమీషన్ల కక్కుర్తి కారణంగా ఆ 30 కోట్ల రుపాయలలో ఒక్క రుపాయి కూడా జడ్చర్లకు రాకపోగా, ఆ నిధులన్నింటినీ మహబూబ్ నగర్ పట్టణానికి మళ్లించారని అనిరుధ్ రెడ్డి విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, అప్పట్లో ఉన్న మంత్రి ముడా నిధుల వినియోగంలో భారీ అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. ముడా నిధులతో చెట్లు పెట్టడానికి రూ.6 కోట్లు, చెట్లు కొట్టేయడానికి రూ. కోటిన్నర ఖర్చు చేసినట్లు బిల్లులు సృష్టించారని అనిరుధ్ రెడ్డి ఉదహరించారు. అయితే ప్రస్తుతం ఈ ఏడాది ముడాకు రూ.29 కోట్లు ఆదాయం రాగా అందులో 30 శాతం జడ్చర్లకు ఇవ్వాల్సిందేనని తాను పట్టుబట్టడంతో ప్రస్తుతం ముడా నుంచి రూ.6.5కోట్లు మంజూరు అయ్యాయని చెప్పారు. ముడా నిధుల విషయంలో గతంలో కేతిరెడ్డిపల్లి నష్టపోయిన విషయాన్ని దృష్టిలో ఉంచుకొని తాను ప్రస్తుతం మంజూరైన నిధుల్లో రూ.90 లక్షలు కేతిరెడ్డిపల్లి గ్రామానికే కేటాయించానని వివరించారు. జడ్చర్ల నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రూ.93 కోట్లు మాత్రమే రాగా, తాను ఏడాది కాలంలోనే రూ.200 కోట్లు మంజూరు చేయించానని వెల్లడించారు. జడ్చర్ల నియోజకవర్గంలో 32 వేల మందికి రూ.269 కోట్లు రుణమాఫీ జరిగిందని చెప్పారు. నియోజకవర్గంలో 99 శాతం మంది రైతులకు రుణమాఫీ జరిగిందన్నారు. మిగిలిన ఒక్క శాతం మంది రైతులకు సాంకేతిక కారణాలతో రుణమాఫీ జరగకపోగా వారికి కూడా రుణమాఫీ అయ్యేలా కృషి చేస్తున్నామని అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏం కావాలన్నా తమకు ఓటు వేయాలనే నిబంధనను పెట్టేవారని, తమ ఓటు వేయకపోతే పింఛన్లు ఆపుతామని బెదిరించేవారని దుయ్యబట్టారు. అయితే తమ ప్రజాపాలనలో ఎవరు ఏ పార్టీ అనే విషయాన్ని చూడకూదని, పేదలైతే వారు ఏ పార్టీకి చెందినవారైనప్పటికీ వారికి ఇళ్లు, రేషన్ కార్డులు, ఇతర పథకాల మంజూరునకు సిఫార్సు చేయాలని ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నేతలకు ఆయన హితవు చెప్పారు. రాజకీయవిబేధాలు ఉంటే వాటిని ఎన్నికలలో కొట్లాడుదామని, అంతే తప్ప పథకాల మంజూరులో వివక్ష చూపకూడదని స్పష్టం చేసారు. బాలానగర్ మండలంలోని కేతిరెడ్డిపల్లి, చింతకుంట తాండా, జడ్చర్ల పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీల్లో ఏర్పాటు చేసిన గ్రామ సభల్లో అనిరుధ్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు.

## సమతుల ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యం : న్యూట్రిషన్ డైట్ పై సర్టిఫికేట్ కోర్స్




**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అటానమస్ లో బుధవారం వృక్ష శాస్త్ర విభాగ ఆధ్వర్యంలో న్యూట్రిషన్ మరియు డైట్ టిక్స్" అనే అంశంపై ఒక నెల సర్టిఫికెట్ కోర్సు ను ప్రారంభించారు.ఈ సర్టిఫికెట్ కోర్సుకు సంబంధించిన బ్రోచర్ను కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డాక్టర్ .వి .రాజేంద్రప్రసాద్ మరియు వైస్ ప్రిన్సిపల్ అమీనా ముంతాజ్ జహన్, ఇతర కళాశాల అధ్యాపకులు ఆవిష్కరించారు.సర్టిఫికెట్ కోర్సును ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ ప్రసంగిస్తూ ,సమతుల్య పోషకాహారం మానవుని ఆరోగ్యంలో కీలకపాత్ర వహిస్తుందని సరైన పోషకాహారం తీసుకోవడం వల్ల మానవుడు ఆరోగ్యంగా ఉంటాడని ,జీవనశైలి వల్ల మరియు పోషకాహార లోపం వల్ల వచ్చే వ్యాధులను నివారించవచ్చని విద్యార్థినులకు సూచించారు.విద్యార్థినులకు ఈ సర్టిఫికెట్ కోర్స్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని విద్యార్థులందరూ ఈ కోర్సులో చేరాలని అన్నారు.అనంతరం సర్టిఫికెట్ కోర్సు కోఆర్డినేటర్ మరియు వృక్ష శాస్త్ర విభాగాధిపతి అమీనా ముంతాజ్ జహాన్ ప్రసంగిస్తూ, సర్టిఫికెట్ కోర్స్ యొక్క ముఖ్య ఉద్దేశాలు, పాఠ్యాంశాలు మరియు కోర్సు పూర్తయిన తర్వాత లభించే ఉద్యోగ అవకాశాల గురించి విద్యార్థినులకు వివరించడం జరిగింది. సమాజంలో ఈరోజు చాలామంది ప్రజలు సరైన పోషకాహారం లేక అనేక రకాలైన వ్యాధులతో బాధపడుతున్నారని అలాంటి వారికి సరైన పోషకాహారాన్ని అందించడం ద్వారా వివిధ రకాల వ్యాధులను నివారించవచ్చని ఈ సర్టిఫికెట్ కోర్స్ లో చేరడం వల్ల విద్యార్థినిలకు పోషకాహారం పైన అవగాహన కలుగుతుందని తెలిపారు. కోర్సు పూర్తయిన తర్వాత విద్యార్థినిలకు ప్రభుత్వ ,ప్రవేట్ ఆసుపత్రులలో , వెల్నెస్ సెంటర్లలో ,స్వచ్ఛంద సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు ఉంటాయని విద్యార్థినిలకు వివరించారు.ఈ సందర్భంగా మహబూబ్నగర్ లోని లైఫ్ కేర్ వెల్నెస్ జోన్ సంస్థ మరియు ఎన్టీఆర్ మహిళా కళాశాల మధ్య పరస్పర అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు.లైఫ్ కేర్ వెల్నెస్ జోన్ సంస్థ డైరెక్టర్ బి. కృష్ణయ్య ప్రసంగిస్తూ ,పోషకాహారం ప్రాముఖ్యతను సరైన పోషకాహారం తీసుకోవడం వల్ల కలిగే లాభాలను మరియు జీవనశైలి వల్ల వచ్చే వ్యాధుల గురించి మరియు వాటిని నివారించే పద్ధతుల గురించి సర్టిఫికెట్ కోర్సుకు సంబంధించిన ప్రాక్టికల్స్ గురించి విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ .బి. రాజేంద్రప్రసాద్ ,వైస్ ప్రిన్సిపల్ అమీనా ముంతాజ్ జహాన్, మైక్రో బయాలజీ విభాగాధిపతి డాక్టర్. శ్రీదేవి,కామర్స్ విభాగ అధ్యాపకులు డాక్టర్ .కిషోర్ కుమార్, లైఫ్ కేర్ వెల్నెస్ జోన్ నిర్వాహకులు బి. కృష్ణయ్య మరియు వృక్షశాస్త్ర విభాగ అధ్యాపకులు డాక్టర్ .కే. సుధీర్ ,డాక్టర్. ఐ .శ్రీవాణి, డాక్టర్ . కె.శ్వేతా రాణి ,డాక్టర్. ఎస్ . త్రివేణి మరియు సుకీర్తిలు పాల్గొనారు.

## ప్రజలు ఎవ్వరు కూడా అయోమయానికి గురికావద్దు

### - ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలు అయిన ఆత్మీయ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇండ్ల కోసం ప్రత్యేక గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. నియోజకవర్గ ప్రజలందరూ కూడా ఈ యొక్క గ్రామ సభల్లో పాల్గొని సంక్షేమ పథకాలు పొందడానికి అర్హత ఉండి ఉన్నవాళ్లు గ్రామ సభల్లో మీరు తప్పకుండా దరఖాస్తు చేసుకోవాలని ఎవరు కూడా అయోమయాన్ని గురికావద్దని గ్రామ సభలలో అధికారులు ప్రజాప్రతినిధులు అందరూ సమన్వయం చేసుకుంటూ అర్హులు అనర్హులను గుర్తించి ఈ యొక్క లబ్ధిదారులను ఎంపిక చేయాలని అధికారులకు సూచించారు.గ్రామసభలలో అధికారులు ప్రకటించిన లిస్టులో అవి ఫైనల్ కావని నిజమైన లబ్ధిదారులు ఎవరన్నా రానివారు ఉంటే వెంటనే ప్రజా గ్రామసభలలో సంబంధిత అధికారులకు అప్లికేషన్ చేసుకోవాలని రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు అర్హులైన వారు తప్పకుండా మీ యొక్క అప్లికేషన్స్ అధికారులు తీసుకుంటారని అదికారులు కూడా గ్రామసభలలో ప్రజలకు వారు అడిగిన విధంగా సమాధానం చెబుతూ అప్లికేషన్స్ తీసుకోగలరని అన్నారు. గ్రామ సభల్లో పాల్గొంటున్న అధికారులు ఎవ్వరు కూడా నిర్లక్ష్యం వహించకుండా ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామసభలలో పాల్గొని వారి నుంచి దరఖాస్తులు స్వీకరించాలని అన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం
23 జనవరి 2025

## 10వార్డు వెంకటేశ్వర కాలనీలో ప్రజా పాలన గ్రామసభ : ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన గ్రామసభల కార్యక్రమంలో భాగంగా బుధవారం అచ్చంపేట పట్టణ మున్సిపాలిటీ పరిధిలో గల 10వ వార్డు వెంకటేశ్వర కాలనీ లో ఏర్పాటుచేసిన ప్రజా పాలన సభా కార్యక్రమానికి గౌరవనీయులు ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గార్ల పార్టీ శ్రీనివాసులు మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత మల్లేష్ గ్రంథాలయ చైర్మన్ రాజేందర్ వార్డు కౌన్సిలర్ శ్రీమతి సునీత శ్రీనివాస్ రెడ్డి , మాజీ కౌన్సిలర్ నరసింహారెడ్డి కమిటీ మెంబర్స్ ఎండి రెహాన్ రమేష్ వార్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఆదేశంతో దివ్యాంగుడికి ట్రై సైకిల్ మంజూరు



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** మహబూబ్ నగర్ జిల్లా భూత్పూర్ మండలం కొత్త కప్పెట గ్రామం లో బుధవారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభ లో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పాల్గొన్నారు. గ్రామ సభలో మంత్రి దరఖాస్తు ధారులతో ఏ ఏ పథకాలకు దరఖాస్తు చేసుకున్నారు మాట్లాడి తెలుసుకున్నారు. దరఖాస్తు దారులు రేషన్ కార్డు లు, ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్ లకు దరఖాస్తు చేసున్నమని వివరించారు. ఈ సందర్భంగా దివ్యాంగుడైన జ్ఞానేశ్వర్ తనకు ట్రై సైకిల్ కావాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. జ్ఞానేశ్వర్ విజ్ఞప్తి కి స్పందించిన మంత్రి ట్రై సైకిల్ మంజూరు ప్రకటించారు. మంత్రి హామీ మేరకు జిల్లా కలెక్టర్ విజయేందిర వెంటనే స్పందించి 45 వేల రూ.ల వ్యయం తో ఎలక్ట్రిక్ చార్జింగ్ బ్యాటరీ తో కూడిన ట్రై సైకిల్ వెంటనే తెప్పించారు. ట్రై సైకిల్ ను రెవెన్యూ అదనపు కలెక్టర్ గ్రామ సభ లో జ్ఞానేశ్వర్ కు అందచేశారు.

## హరినాథ్ రెడ్డి పార్థివదేహాన్ని పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే



**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని మేకల సోంపల్లి గ్రామానికి చెందిన హరినాథ్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు ఈ విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి వారి స్వగృహం చేరుకుని ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గద్దం కృష్ణారెడ్డి, మాజీ జడ్పీటీసీలు ప్రభాకర్ రెడ్డి, రాజశేఖర్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఆంజనేయులు, నాయకులు, రమేష్ రెడ్డి, భరత్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌కు సన్మానం



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల నూతన తహశీల్దార్ గా బి.వెంకటేష్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కున్సి గ్రామ బీఆర్ఎస్ నాయకులు సన్మానించారు. బుధవారం కున్సి రైతు వేదిక లో ఏర్పాటు చేసిన గ్రామసభకు విచ్చేసిన తహశీల్దార్ ను బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అర్హులైన పేద ప్రజలకు అందించి, మండల అభివృద్ధికి కృషి చేయాలని తహశీల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సురేష్, మహాదేవ్, భీమ్, శివప్ప, కురుమూర్తి, గోపాల్ , తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తాం : ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలోని బుధవారం పట్టణ మున్సిపాలిటీ లోని 4 ,6 వార్డులలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన గ్రామసభలు లకు ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మరియు మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు కమిషనర్ శ్యాంసుందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ సభల్లో నిజమైన అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందుతాయని ఎవరు కూడా ఆందోళన చెందవలసిన అవసరం లేదు ప్రజా పాలనలో గ్రామసభల్లో అర్హులైన ప్రతి ఒక్కరు కూడా ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు ఆత్మీయ భరోసా , రైతు భరోసా వంటి సంక్షేమ పథకాలకు అరులైన వారు గ్రామసభల్లో సంబంధిత శాఖ అధికారులకు దరఖాస్తులు ఇవ్వాల్సి ఉంటుందని కాబట్టి ఈ యొక్క ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని కావున అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తూ నిజమైన లబ్ధిదారులు అర్హులైన ప్రతి ఒక్కరు కూడా దరఖాస్తు శేషు కోవాల్సిందిగా ఎమ్మెల్యే కోరారు. అర్హులను గుర్తించి జనవరి 26వ తేదీన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గంగాపురం రాజేందర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత మల్లేష్, కౌన్సిలర్లు గౌరీ శంకర్, మాజీ ఎంపీపీ రామనాథం, నాయకులు సాదిక్, మహేష్, స్థానిక ప్రజలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## న్యాక్‌కు సన్నద్ధమైన పాలమూరు యూనివర్సిటీ

### - నేటి నుంచి మూడు రోజులపాటు పీ యూ లో న్యాక్ బృందం పర్యటన



**మహబూబ్ నగర్ పీయూ మేజర్ న్యూస్ :** బుధవారం పీయూ లో మీడియా సమావేశాన్ని ఉపకులపతి ఆచార్య జి ఎన్ శ్రీనివాస్ ,రిజిస్ట్రార్ డాక్టర్ డి చెన్నప్ప ఏర్పాటుచేశారు. వీసీ మాట్లాడుతూ, మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో ఓయూ పరిధిలో ఉన్న పీజీ కాలేజీ 2008 - 2009 విద్యా సంవత్సరం నుంచి పాలమూరు యూనివర్సిటీ గా ఏర్పడిందని, 171 ఎకరాల సువిశాలమైన సుందరమైన ఆధునిక వసతులతో, నూతన భవంతులతో దినదినాభివృద్ధి చెందుతుందని,ప్రారంభంలో ఐదు కోర్సులతో మొదలైన పాలమూరు యూనివర్సిటీ ప్రస్థానం నేడు 18 కోర్సులతో కళకళలాడుతుందని,పి యు క్యాంపస్లో పీజీ కాలేజీ, కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, కాలేజ్ ఆఫ్ ఫార్మసీ తో పాటు పియు పరిధిలో వనపర్తి పిజి సెంటర్, గద్వాల పిజి సెంటర్ ,కొల్లాపూర్ పీజీ సెంటర్లు ఉన్నాయని,పాలమూరు యూనివర్సిటీలో డిగ్రీ ,పీజీ పూర్తి చేసిన విద్యార్థులు దేశ విదేశాలలో పీహెచ్డీలు మరియు పిడిఎఫ్లు చేస్తున్నారని, వేలాదిమంది విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలలో స్థిరపడ్డారని అన్నారు. పీ యూ లో పరిశోధనల కు పెద్ద పీట వేస్తున్నామని,పాలమూరు యూనివర్సిటీలో అధ్యాపకులు చేసిన పరిశోధన పత్రాలు జాతీయ అంతర్జాతీయ జర్నల్స్లో ప్రచురితమయ్యాని, అధ్యాపకులు యంగ్ సైంటిస్ట్ అవార్డులు ప్రభుత్వ ప్రాజెక్టులు, మైనర్,మేజర్ రీసెర్చ్ ప్రాజెక్టులతో పాటు పేటెంట్ హక్కు సాధించి పాలమూరు యూనివర్సిటీ పేరును మారుమోగేలా చేశారని అన్నారు.పరీక్షల విభాగం గురుంచి మాట్లాడుతూ ,యూనివర్సిటీలో ఉన్న పరీక్షల విభాగము విద్యార్థుల రిజల్ట్స్ ఎంతో పారదర్శకంగా, సకాలంలో వచ్చే విధంగా ఆన్లైన్లో ఎన్నో సంస్కరణలు చేశారని,పీ యూ పరిధిలో యూజీ -15,263,బి . ఎడ్ -2,405,ఎం . ఎడ్ -86,బి . పీ . ఎడ్ -103, ఎం బి ఏ -281,పీజీ -1360,ఫార్మసీ -256 మంది విద్యార్థులు ప్రస్తుతం చదువుతున్నారని,పీ యూ పరిధిలో పీహెచ్డీ ప్రోగ్రాం లు వివిధ కోర్స్ లలో అందుబాటులో ఉన్నాయని, తెలుగు -12,ఇంగ్లీష్ -16,పొలిటికల్ సైన్స్ -4,కామర్స్ -12,ఫిజిక్స్- 21, కెమిస్ట్రీ -32,మైక్రోబయాలజీ -25 ఫీజికల్ ఎడ్యుకేషన్ -6, ఫార్మసీ -3 మంది విద్యార్థులు పీహెచ్డీ లో అడ్మిషన్ పొందారని,పీ యూ పరిధిలో పీహెచ్డీ ప్రోగ్రాం లు వివిధ కోర్స్ లలో అందుబాటులో ఉన్నాయి అన్నారు. తెలుగు -12,ఇంగ్లీష్ -16,పొలిటికల్ సైన్స్ -4,కామర్స్ -12,ఫిజిక్స్- 21, కెమిస్ట్రీ -32,మైక్రోబయాలజీ -25 ఫీజికల్ ఎడ్యుకేషన్ -6, ఫార్మసీ -3 మంది విద్యార్థులు పీహెచ్డీ లో అడ్మిషన్ పొందారని అన్నారు. అత్యున్నత గ్రేడింగే లక్ష్యం - ఉపకులపతి ఆచార్య జి ఎన్ శ్రీనివాస్ అన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య చెన్నప్ప మాట్లాడుతూ ,ప్రస్తుతం ఉన్న బి గ్రేడ్ నుంచి ఏ ప్లస్ ప్లస్ గ్రేడ్ కోసం బోధన బోధనేతర తర సిబ్బంది మరియు విద్యార్థులు అందరము సమిష్టి కృషి చేస్తున్నామని,అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని,పీ యూ లో న్యాక్ సందర్శన కోసం అన్ని పనులు పూర్తి అయ్యాయని, విభాగాలలో, లైబ్రరీ లో, ల్యాబ్ లలో అన్ని వసతులు కల్పించామని,నాక్ లో మంచి గ్రేడ్ వస్తే తెలంగాణ రాష్ట్రంలో నెంబర్ 1 స్థానంలో పాలమూరు యూనివర్సిటీ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏ సి డైరెక్టర్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి ,సంయుక్త సంచాలకులు డాక్టర్ రంగం భాస్కర్ ,పి ఆర్ ఓ డాక్టర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించండి ప్రమాదాలను అరికట్టండి

### -నాగర్‌కర్నూల్ జిల్లాఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** బుధవారం రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ పట్టణంలో పోలీస్ స్టేషన్ నుండి అంబేద్కర్ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో కలిసి జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ పాల్గొన్నారు. వివిధ పాఠశాలల విద్యార్థులకు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించిన అనంతరం, పోలీస్ స్టేషన్ వద్ద ర్యాలీని కలెక్టర్, ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు. విద్యార్థినీ విద్యార్థులు, పోలీసులు, తదితరులు రోడ్ భద్రత నియమాలు సంబంధించి ప్లకార్డులు పట్టుకుని నుండి అంబేద్కర్ చౌక్ వరకు భారీ ర్యాలీ కొనసాగింది. విద్యార్థినీ విద్యార్థులు ప్రమాదాల నివారణకు ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై “ట్రాఫిక్ నిబంధనలు పాటించండి ప్రమాదాలను అరికట్టండి,” “హెల్మెట్ ధరించడం మన ప్రాణానికి రక్షణ” వంటి నినాదాలతో రహదారి గుండా ముందుకు సాగారు. అంబేద్కర్ చౌక్ వద్ద నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,%ాా% జాతీయ రోడ్ భద్రత మాసోత్సవాల్లో- 2025 జనవరి 1 నుండి 31వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు. ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసు అధికారులు, రోడ్డు భద్రత అధికారులు, ఆర్టీసీ అధికారులు, వివిధ కళాశాలల విద్యార్థులు రోడ్డు భద్రత అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ,%ాా%. నాగర్ కర్నూల్ జిల్లాలో రోడ్డు ప్రమాదాలు తగ్గించే దిశగా అనేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ఫోన్ డ్రైవింగ్ లాంటి కార్యకలాపాలకు నివారణ చర్యలు చేపడుతున్నామని, ప్రజలు ట్రాఫిక్ రూల్స్ పాటించడం ద్వారా మరణాలను తగ్గించవచ్చని వివరించారు. పోలీసులు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నారని తెలిపారు. అనంతరం రహదారి భద్రతకు సంబంధించి పోస్టర్లు జిల్లా ఎస్పీతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా బ్లూ కోర్ట్స్ కు హెల్మెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ రామేశ్వర్, ఆర్టీవో బాలు, డిఎస్పి శ్రీనివాస్, ఆర్టీసీ డిపో మేనేజర్ పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తాం

### - ఆత్మకూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రం ప్రారంభించిన జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ



**ఆత్మకూర్, మేజర్ న్యూస్:** ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యసేవలు ప్రజలకు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు. మంగళవారం ఆత్మకూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా డయాలసిస్ కేంద్రాన్ని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో కలిసి మంత్రి దామోదర ప్రారంభించారు. యంత్రాలను స్విచ్ ఆన్ చేసి సేవలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో వివిధ రకాల వైద్యసేవలు మెరుగుపరిచేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు. పేదలకు వైద్యసేవలు అందించడంలో అవి ఆదర్శంగా నిలిచేలా చేయడమే తన లక్ష్యమన్నారు. ఆత్మకూర్ ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకలుగా ఉన్నతీకరిస్తామని చెప్పారు. డయాలసిస్ సేవల కేంద్రం ఏర్పాటుతో ఆత్మకూర్ సమీప ప్రాంత ప్రజలకు వెసులుబాటుగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మక్తల్, దేవరకద్ర ఎమ్మెల్యేలు వాకిటి శ్రీహరి, జి మధుసూదన్ రెడ్డి, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, డిఎమ్ అండ్ హెచ్ ఓ శ్రీనివాసులు, కాంగ్రెస్ నాయకులు నాగరాజు గౌడ్, రహమతుల్లా, నల్గొండ శ్రీనివాసులు, పరమేశ్వర్, తులసిరాజు, మొగిలి గంగాధర్ గౌడ్,చికెన్ వెంకటన్న తదితరులు ఉన్నారు.

## జిల్లా విద్యా శాఖ ఆదేశాల మేరకు హిందీ సబ్జెక్టు బోధించే ఉపాధ్యాయుల సమావేశం




**దామరగిద్ద మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా విద్యాశాఖ ఆదేశానుసారం ప్రతి సబ్జెక్టు వారు తమ తమ కాంప్లెక్స్ లలో వివిధ తరగతులకు సంబంధించిన అంశాలు చర్చించడం జరిగింది. అందులో భాగంగానే హిందీ భాష కు సంబంధించి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దామరగిద్ద కాంప్లెక్స్ లో సమావేశం జరిగింది. పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అశోక్ మాటా డుతూ హిందీకి సంబంధించిఉన్నతి, లక్ష్యం వంటి మార్గదర్శకాలు పాటించి, ప్రత్యేకంగా పదవ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచడానికి యాక్షన్ ప్లాన్ అమలు చేయాలని మరియు వారాంతపు పరీక్షల మీద అధికంగా దృష్టి పెట్టాలని అన్నారు .ఈ కార్యక్రమ నిర్వహణ హిందీ కాంప్లెక్స్ సెక్రటరీ లక్ష్మీనారాయణ ఎక్బోటే నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా కాంప్లెక్స్ పరిధిలోని దామరగిద్ద, మద్దూరు, కోస్గి మండలాలలో పనిచేస్తున్న హిందీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు వారు తమతమ సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.

## వర్గీకరణ కోసం ఐక్యంగా పోరాడుదాం

### - కౌన్సిలర్ ఆలూరి శశికిరణ్



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** ఎస్సీ వర్గీకరణ కోసం యువకులంతా ముందుకు వచ్చి ఐక్యంగా పోరాటం చేయాలని కౌన్సిలర్ ఆలూరి శశికిరణ్ పిలుపునిచ్చారు . ఎస్సీ వర్గీకరణ కోసం ఫిబ్రవరి 07న హైదరాబాద్‌లో జరగబోయే లక్ష డప్పులు, వేయి గొంతుకలభారీ సాంస్కృతిక ఆయుధ ప్రదర్శన మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ జడ్చర్ల మండల కేంద్రంలోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కళాభవన్ లో బుధవారం సమావేశ నిర్వహించారు. జడ్చర్ల టౌన్ , మండల మాదిగ యువకులు, నాయకులు సమావేశమై కార్యాచరణ పై చర్చించారు. ఎస్సీ వర్గీకరణ అమలు కోసం జరిగే మహాసభకు జడ్చర్ల మండలం నుండి, ప్రతి దళిత వాడ, ప్రతి గ్రామం నుండి డప్పులతో,గుంపుగా తరలి రావాలని పిలుపునిచ్చారు. వర్గీకరణ అమలు అయ్యేవరకు కలిసికట్టుగా పని చేద్దామని, ఆ దిశగా అడుగులు వేద్దామని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆలూరి శశికిరణ్, జడ్చర్ల బీఎస్పీ ఇంచార్జి తప్పెట విజయ్, ఇందిర నగర్ చంద్రకాంత్, రాజేష్, సంజీవ, వంశీ, సత్యం, శైలు,పాతబజార్ రవికిషోర్, శివప్రసాద్, శివ, రమేష్, సాయి, సంజీవయ్య కాలనీ మల్లికార్జున్, ప్రభు, మహేష్, బాబీ స్ట్రీట్ ప్రకాష్, నర్సింలు, శాంతి నగర్ కుమార్, బాబు, గొల్లపల్లి పురుషోత్తం, ఉదందాపూర్ దాస్, వల్లూరు బాలు, బూర్గుపల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే పర్ణికా రెడ్డి



**కోయిల్ కొండా మేజర్ న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలో పలు గ్రామాలలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాలను, మార్కెటింగ్ గోదాములను, ప్రభుత్వ భవనాలను, కమ్యూనిటీ హాల్ ను ఎమ్మెల్యే తో పాటు ఎంపీ డీకే అరుణ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విద్యాసాగర్, కాంగ్రెస్ పార్టీ నారాయణపేట జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు యాదయ్య, మాజీ ఎంపిటిసి రవి కిరణ్, నాయకులు సత్యపాల్ రెడ్డి, రాము నాయక్, రవి నాయక్ , విట్టల్ నాయక్, రవి యాదవ్, పి.శేఖర్, విక్రమ్ గౌడ్, మధు, నాగరాజు ,రామస్వామి, రాజశేఖర్ గౌడ్, మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా-వైద్యాభివృద్ధియే ప్రభుత్వ లక్ష్యం

### - అమరచింతకు పి హెచ్ సి మంజూరు - ఆశ వర్కర్లకు 18వేల వేతనాలు ఇచ్చుటకు ప్రభుత్వ కృషి

### - రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



**అమరచింత, మేజర్ న్యూస్:** విద్యా వైద్యాభివృద్ధికై ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. బుధవారం సాయంత్రం 6:30 అమరచింత మండల కేంద్రంలోని డి.ఎం. ఆర్. ప్రభుత్వ ఆస్పత్రిని వైద్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి లతో పాటు రాష్ట్ర కల్లుగీత సెల్ డిపార్ట్మెంట్ కేశం నాగరాజు గౌడ్ లు సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ అమరచింత మండల కేంద్రంలో హైకోర్టు సీనియర్ న్యాయవాది దేశాయి ప్రకాష్ రెడ్డి తన తండ్రి దేశాయి మురళీధర్ రెడ్డి పేరిట అన్ని వసతులతో కూడిన భవనాన్ని నిర్మించి ఆసుపత్రికి అప్పజెప్పడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు. అమరచింత పట్టణంలో ఇంత మంచిగా భవనాన్ని నిర్మించి ప్రభుత్వానికి అప్పజెప్పడం సంతోషకరమైన విషయమని దామోదర రాజనర్సింహ హర్షం వ్యక్తం చేశారు. అమరచింత, నర్వ మండలాల ప్రజలకు ఈ ఆసుపత్రి నుంచి వైద్య సేవలను అందించుటకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. దేశాయి ప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్మించిన ఈ ఆసుపత్రిని త్వరలోనే పిహెచ్సి గా అప్గ్రేడ్ చేసి మంజూరు చేస్తానని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి హామీ ఇచ్చారు. త్వరలోనే అమరచింతకు ఈ ఆసుపత్రిని ప్రాథమిక హెల్త్ సెంటర్ గా మంజూరు చేస్తూ ఆదేశాలను జారీ చేస్తానని వైద్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హామీ ఇచ్చారు. ఆశా వర్కర్లకు 18 వేలు వేతనాలను పెంచుటకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఆశా వర్కర్లకు మంత్రి హామీ ఇచ్చారు. మంత్రితో పాటు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో శ్రీనివాసులు, తహసిల్దార్ రవికుమార్, ఎంపీడీవో శ్రీనివాసులు, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయూబ్ ఖాన్, మండల అధ్యక్షుడు కేజీ మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎస్ఎం అరుణ్ కుమార్, నాయకులు పోసిరి గారి విష్ణు, శ్యాం కుమార్, ప్రకాశం, మహంకాల విష్ణు, తిరుమలేష్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# రెండేళ్లలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రూ.70కోట్లు

### - పరిశ్రమల సహకారంతో పాఠశాలల్లో మౌలిక సదుపాయాల ఏర్పాటు

### - నిధుల సమీకరణ కోసం 28న ప్రత్యేక సమావేశం - 10 విద్యార్థుల ప్రేరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వెల్లడి



**జడ్చర్ల, మేజర్ న్యూస్ :** రాబోయే రెండేళ్లలో రూ.70 కోట్ల వ్యయంతో నియోజకవర్గంలోని పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తామని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి తెలిపారు. దీని కోసం అవసరమైన నిధులను పోలేపల్లి సెజ్ లో ఉన్న పరిశ్రమల నుంచి సీఎస్ఆర్ పథకం కింద సేకరిస్తామని చెప్పారు. పాఠశాలల అభివృద్ధికి అవసరమైన నిధుల సమీకరణ కోసమే పరిశ్రమల నిర్వాహకులు, విద్యాశాఖ అధికారులతో ఈనెల 28న ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటుచేసామని వెల్లడించారు. జడ్చర్ల కేంద్రంలోని ప్రేమ్ రంగా గార్డెన్లో బుధవారం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పదవ తరగతి విద్యార్థుల ప్రేరణ కార్యక్రమానికి అనిరుధ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగానే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, 10వ తరగతి విద్యార్థుల భవిష్యత్తుకు అత్యంత కీలకమని, పదో తరగతి తర్వాతనే విద్యార్థులు వారి భవిష్యత్తులో ఏ వృత్తిని ఎంచుకుంటారనే విషయం నిర్ధారణ అవుతుందని చెప్పారు. పదో తరగతిలో సాధించిన మార్కుల ఆధారంగానే మంచి కళాశాలల్లో, కోర్సుల్లో ప్రవేశాలు లభిస్తాయని అన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని తాము పదవ తరగతి విద్యార్థుల కోసం డిజిటల్ కంటెంట్ పుస్తకాలను తయారు చేయించి విద్యార్థులకు ఉచితంగా ఇస్తున్నామన్నారు. 8,9,10 తరగతుల విద్యార్థుల కోసం మ్యాథ్స్, ఫిజిక్స్, బయాలజీ, సోషియల్ పాఠ్యాంశాలకు సంబంధించిన డిజిటల్ కంటెంట్ ను తాము తయారు చేయించామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి టీచర్లు ఉన్నప్పటికీ సరైన మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అనిరుధ్ రెడ్డి చెప్పారు. అయితే విద్యార్థుల వెతలు తీర్చడంలో భాగంగానే తాను ఈ ఏడాది నియోజకవర్గంలోని విద్యార్థులందరికీ బాటా షూలను ఇచ్చామని గుర్తు చేసారు. వచ్చే విద్యాసంవత్సరంలో బాటా షూలతో పాటుగా స్కూల్ బ్యాగు, వాటర్ బాటిల్లను కూడా విద్యార్థులందరికీ ఇస్తామని ప్రకటించారు. నియోజకవర్గంలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన భవనాలు, ఫర్నీచర్, మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడానికి రూ.70 కోట్లు అవసరమౌతాయని అధికారులు అంచనా వేయడం జరిగిందని తెలిపారు. ఒక ఎమ్మెల్యేగా తాను ఇంత పెద్ద మొత్తాన్ని ప్రభుత్వం నుంచి తీసుకురావడం కొంత కష్టమేనని అభిప్రాయపడ్డారు. ఈ పరిస్థితుల్లోనే పోలేపల్లి సెజ్ లోని పరిశ్రమల నుంచి సీఎస్ఆర్ పథకం ద్వారా రూ.70 కోట్లను సమీకరించనున్నామని వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే ఈనెల 28న పరిశ్రమల నిర్వాహకులతో ఒక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసామని, ఆ సమావేశంలో నియోజకవర్గంలోని పాఠశాలల అవసరాలను వివరించి నిధులను సమీకరిస్తామని చెప్పారు. సీఎస్ఆర్ పథకంలో భాగంగా సేకరించే రూ.70 కోట్ల నిధులతో రాబోయే రెండేళ్ల కాలంలో అన్ని పాఠశాలలను అభివృద్ధి చేయడం తన లక్ష్యమని తెలిపారు. ఇప్పటి వరకూ ఇలాంటి ప్రయత్నం ఎవరూ చేయలేదన్నారు. గత ప్రభుత్వం హయాంలో ఎవరూ కూడా స్కూలు పిల్లల కోసం ఏమీ అడగకుండా " మీ ఇంటికొస్తే మాకేమిస్తారు.. మా ఇంటికి వస్తే మాకేం తెస్తారు.." అనే విధానంతో సీఎస్ఆర్ నిధులను కూడా తమ స్వలాభానికే వినియోగించుకున్నారని అనిరుధ్ రెడ్డి విమర్శించారు. విద్యార్థులు భవిష్యత్తులో తమ అభిరుచికి అనుగుణంగా తామేమి కావాలనే విషయాన్ని తామే స్వయంగా నిర్ణయించుకోవాలని హితవు చెప్పారు. విద్యార్థులకు తమ కెరియర్ పరంగా ఎలాంటి సందేహాలు ఉన్నా తమ తల్లిదండ్రులతో కలిసి తన కార్యాలయానికి వస్తే అవసరమైన సలహాలు ఇస్తామని అనిరుధ్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగానే పదవ తరగతి విద్యార్థులకు డిజిటల్ కంటెంట్ పుస్తకాలను ఆయన పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మంజులా దేవి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి

### - జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి రజిని




**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** విద్యార్థులు చదువుతోపాటు చట్టాల పైన అవగాహన పెంచుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి.రజని అన్నారు. బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని మైనారిటీ బాలుర జూనియర్ కళాశాలలో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనంలోనే దేశభక్తి, సమాజం పట్ల అవగాహన తో ముందడుగు వేయాలని సూచించారు. బాలల కోసం ఉద్దేశించిన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మైనర్ పిల్లలకు వివాహాలు చేయడం నేరమని చెప్పారు. మైనర్లు వాహనాలు నడపరాదని చెప్పారు. చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన శిక్షలు ఉంటాయని అన్నారు. చట్టానికి అందరూ సమానులే అని వివరించారు. డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ జి ఉత్తరయ్య మరియు సఖి కేంద్రం లీగల్ కౌన్సిల్ దేగల కృష్ణయ్య, కళాశాల ప్రధానాచార్యులు శ్రీధర్, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కొటకొండ, గార్లపాడు మండలాల ఏర్పాటుకు ఎంపి.అరుణ హామీ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** కోట కొండ ,గార్లపాడ్ కొత్త మండలాల ఏర్పాటుకు కృషి చేస్తానని పాలమూరు ఎంపి.డి కే.అరుణ హామీ ఇచ్చారు.బుధవారం పాలమూరు పార్లమెంట్ పరిధిలోని కోయిలకొండలో మండలంలో ఎంపీ అరుణ పర్యటించారు.ఈ సందర్భంగా నారాయణపేట జిల్లా కొటకొండ, మహబూబ్ నగర్ జిల్లా గార్లపాడును మండలాలుగా ఏర్పాటు చేయాలని ఎంపీ అరుణకు స్థానికులు పార్టీ నాయకులు వినతులు సమర్పించారు. అందుకు సానుకూలంగా స్పందించిన ఎంపీ అరుణ ఎంపీటీసీ సీట్లు, పాపులేషన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు సాధ్యాసాధ్యాలపై అధికారులతో చర్చించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.మండలాల ఏర్పాటుకు నా వంతు కృషి చేస్తా అన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఎస్.ఐ విక్రమ్




**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా బుధవారం మండల పరిధిని పోమాల్ గ్రామంలో ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల,రోడ్డు భద్రత పట్ల ప్రజలందరూ ముఖ్యంగా యువత అప్రమత్తంగా ఉండాలని నవాబుపేట్ ఎస్ఐ విక్రమ్ యువతకు విద్యార్థులకు ప్రజలకు అవగాహన కల్పిస్తూ మాట్లాడుతూ,ప్రజలు సైబర్ నేరాలు,రోడ్డు భద్రత నియమాలపై,గుర్తు తెలియని కొత్త వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని,ముఖ్యంగా విద్యార్థులు యువత ఆన్లైన్ గేమ్లు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, ఆన్లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని,తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్లకు స్పందించరాదని,ఫోనుకు వచ్చే తెలియని ఓటీపీలు చెప్పకూడదని,ఫోన్లో తెలియని లింకులను ఓపెన్ చేయొద్దని, ఆన్లైన్లో డబ్బులు కోల్పోయినట్లయితే టోల్ ఫ్రీ నంబర్1930కు సమాచారం ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పోలీస్ సిగ్బంది,ప్రజలు,యువకులు,విద్యార్థులు తదితరు పాల్గొన్నారు.

## గువ్వల బాల్ రాజ్ మళ్లి గెలిస్తే అచ్చంపేటను అమ్ముకునే వాడు

### - మైలారం మైనింగ్‌కు ఎంఎల్ఏ డాక్టర్ వంశీకృష్ణకు ఎలాంటి సంబంధం లేదు

### - యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుంద మల్లికార్జున్



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** మాజి ఎంఎల్ఏ గువ్వల బాల్ రాజ్ గత 10 సంవత్సర ల పాలనలో అచ్చంపేట ప్రాంతం లో ఉన్నా వనరులను మొత్తం దోచు కున్నాడని, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుంద మల్లికార్జున్ బుధవారం ఒక ప్రకటనలో ఆరోపించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడో సారి మల్లి గెలిస్తే అచ్చంపేట ప్రాంతాన్ని బహుళ జాతి కంపెనీలకూ అమ్ముకునే వాడు అని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుంద మల్లికార్జున్ అన్నారు.అచ్చంపేట నియోజక వర్గంలో ఉన్న ప్రతీ గుడి దగ్గర, అడవులలో ఉన్నా గుప్త నిధులను తోవ్వుకొన్నాడని, నల్లమలలో ఉన్న యురేనియం తవ్వకాలకు అనుమతులు ఇచ్చారని, మైలారా ము మైనింగ్ కు కూడా మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సహకారంతొనే అనుమతులు మంజూరు అయ్యాయి అని అన్నారు. గువ్వల బాల్ రాజ్ ఏమి తెలియని అమాయికూడిలా నటిస్తున్నాడని అన్నారు. మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు నటనకు ఆస్కార్ అవార్డులు ఇవ్వాలని ఎద్దేవా చేసారు.ఈ ప్రాంత వాసిగా ఎంఎల్ఏ డాక్టర్ వంశీకృష్ణ ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నారని, అది జిర్ణించు కోలేని కొందరు అసత్య ఆరోపణలు చేస్తున్నారని మానుకోవాలి అని అన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వత్తుగుండ్ల గ్రామానికి చెందిన కారంపోడి మణెమ్మ రెండు రోజుల క్రితం బస్సు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకున్న నారాయణ పేట ఎమ్మెల్యే డా " చిట్టెం పర్ణిక రెడ్డి బుధవారం ఉదయం భాధితురాలి కుటుంబాన్ని పరమర్శించారు. ఎమ్మెల్యే వెంట మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాల్ రెడ్డి ముదిరాజ్ జిల్లా సీనియర్ నాయకులు మ్యాకలి హన్మంతు ,విజయ్ గౌడ్, ధర్మేంద్ర తదితరులు పాల్గొన్నారు. 53

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ :** గోపాలపేట మండలం బుద్ధారం గ్రామానికి చెందిన పానుగంటి చిన్న బుచ్చన్న మృతి చెందడంతో ఆ కుటుంబానికి బి ఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకులు శ్రావణ్ కుమార్ పరామర్శించి మానవతా దృక్పథంతో 2000 రూపాయలు అందజేశారు ఈ కార్యక్రమంలో పానుగంటి కురుమయ్య పానుగంటి ఓంకార్ పెద్ద వెంకటేష్ కొండయ్య మహేష్ తదితరులు

## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటిద్దాం.. రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం - జిల్లా కలెక్టర్,ఎస్పీ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ యోగేష్ గౌతమ్ కోరారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా నారాయణ పేట ఆర్టీవో శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో ఏర్పాటు చేసినఅవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ ,ఎస్పీ యోగేష్ గౌతమ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. లో కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ మన అందరి బాధ్యత అన్నారు. సమిష్టి కృషితోనే ప్రమాదాలను నివారించ వచ్చని చెప్పారు. విద్యార్థు లకు రోడ్డు ప్రమాదాల గురించి స్కూలు కళాశాలలో వ్యాస రచన పోటీలు నిర్వహించాల ని తెలిపారు. తల్లిదండ్రులు ఇంట్లో నుండి బయటికి వెళ్ళే టప్పుడు ట్రాఫిక్ నియమాలు పాటించాలని తల్లిదండ్రులకు తెలపాలని సూచించారు. అనంతరం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లా డుతూ నారాయణపేట జిల్లాలో పోయిన సంవత్సరం 250 వరకు రోడ్డు ప్రమాదాలు జరిగాయని అందులో 102 మంది చనిపోవడం జరిగిం దని, ఈసారి రోడ్డు ప్రమాదా లను గణనీయంగా తగ్గించ డానికి అన్ని శాఖల ఆధ్వ ర్యంలో విస్తృతంగా అవగా హన కార్యక్రమాలు నిర్వహి స్తున్నామని తెలిపారు. విద్యా ర్థులు ముందుగా మూడు నిబంధనలు గుర్తించుకో వాలని తెలిపారు. అందులో ఇంట్లో నుండి ఫ్యామిలీ వాళ్లు బయటికి వెళ్లే సమయంలో తప్పకుండా హెల్మెట్ ధరించా లని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు ఏర్పాటు చేసి న వాల్‌పోస్టర్ ను ఆవిష్కరిం చారు. అనంతరం ఆర్టీవో కార్యాలయ అధికారులు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరిం చుకుని అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం రోడ్డు భద్రత మాసోత్సవాల పై ఏర్పాటు చేసిన ర్యాలీని జిల్లా ఎస్పీ తో కలసి కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి కలెక్టర్, ఎస్పీ, ఇతర జిల్లా అధికారు లు ర్యాలీలో పాల్గొన్నారు. మినీ స్టేడియం నుంచి ప్రారం భమైన ర్యాలీ మనోహర్ థియేటర్ నుంచి పాత బస్టాం డ్, సత్య నారాయణ చౌరస్తా మీదుగా తిరిగి మినీ స్టేడియా నికి చేరుకుంది. ఈ కార్యక్ర మంలో మార్కెట్ చైర్మన్ సదాశివరెడ్డి, ఆర్టీవో మేఘా గాంధీ, డీఎస్పీ నల్లపు లింగ య్య, ఆర్టీసీ డిఎం లావణ్య, డీఈవో గోవిందరాజులు, మున్సిపల్ కమిషనర్ సునీత, మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివ రెడ్డి,వైస్ చైర్మన్ కొనంగేరి హనుమం తు, సిఐ శివశంకర్, ఎస్. ఐ. వెంకటేశ్వర్లు, ఆర్టీవో కార్యా లయ, పోలీసు అధికారులు, సిబ్బంది, ఆయా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 3న భవన కార్మికుల హక్కుల సాధనకై మహా ధర్నా చలో హైదరాబాద్

### - మహా ధర్నా గోడపత్రికను ఆవిష్కరించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు పిల్లి.హరిచంద్ర



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** జనవరి భవన కార్మికుల హక్కుల సాధనకై మహాధర్నా సాధనకై ఫిబ్రవరి 3వ తేదీన హైదరాబాదులో నిర్వహించే మహా ధర్నాకు మహబూబ్నగర్ జిల్లా నుంచి భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో తరలి రావాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పిల్లి హరిచంద్ర, జిల్లా అధ్యక్షులు సీమోను పిలుపునిచ్చారు. అచ్చంపేట పట్టణంలోని బుధవారం భవన కార్మిక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ భవన నిర్మాణ రంగాల కార్మికుల హక్కుల సాధనకై నిరంతరం పోరాటం చేస్తామని భవన నిర్మాణ రంగాల కార్మికుల హక్కుల సాధనకై మహాధారణ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కార్మికుల సంక్షేమ పథకాలు ప్రైవేటు కంపెనీలకు అప్పజెప్పొద్దని పెండింగ్ లో ఉన్న క్లెయిమ్స్ వెంటనే క్లియర్ చేయాలని 55 సంవత్సరాలు దాటిన కార్మికులకు వృద్ధాప్య పెన్షన్ అమలు చేయాలని, వెల్ఫేర్ బోర్డు చైర్మన్‌ను నియమించాలని, వెల్ఫేర్ బోర్డు నుండి అందించే బోగస్ కార్డులను రద్దు చేయాలని, డిమాండు చేశారు. ఫిబ్రవరి 3న జరిగే మహాధర్నాకు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున కార్మికులు తరలి రావాలని కోరారు. అనంతరం భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో మహాధర్న గోడ పత్రికను విడుదల చేశారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడుఖాజ,తిరుపతయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎల్లికంటి నిరంజన్, తాటికొండ వెంకటయ్య, శ్రీను, అర్జున్, సాంబయ్య, బాబు సాగర్, సూరి, జంజీవులు,తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరూ గ్రామసభ ద్వారా దరఖాస్తు సమర్పించాలి

### - పెద్దాపూర్ గ్రామంలో గ్రామసభకు హాజరైన జిల్లా కలెక్టర్




**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** నాగర్ కర్నూల్ మున్సిపాలిటీలోని 13వ వార్డులో వార్డు సభకు, నాగర్ కర్నూల్ మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో గ్రామసభకు జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన వారందరూ గ్రామసభ ద్వారా దరఖాస్తు సమర్పిం చాలని సంక్షేమ పథకాలకు సంబంధించి నిర్దేశిత ప్రణాళికకు అనుగుణంగా గ్రామ, వార్డు సభలు నిర్వహించాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. అన్ని గ్రామాలు, వార్డులలో ప్రణాళికాబద్ధంగా సభలు నిర్వహించాలని సూచించారు. ఆయా పథకాల కింద ఇప్పటివరకు దరఖాస్తులు చేసుకోని వారి నుండి గ్రామ సభలలో అర్జీలు స్వీకరించాలని, వాటిని తప్పనిసరిగా పరిశీలించి అర్హులైన వారికి లబ్ధి చేకూర్చడం జరుగుతుందని స్పష్టంగా తెలియజేయాలన్నారు. లబ్ధిదారుల జాబితాను గ్రామ సభల్లో చదివి వినిపించాలని, ఎవరికైనా అభ్యంతరాలుంటే వారి నుండి దరఖాస్తులు స్వీకరించాలన్నారు. ఎలాంటి అపోహలు తలెత్తకుండా ప్రజలకు స్పష్టంగా ప్రభుత్వ ఉద్దేశ్యాన్ని వివరించాలని, సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామ సభలలో ఆయా పథకాలకు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించే సమయంలో కుటుంబ యజమాని పేరు, కుటుంబ సభ్యుల పేర్లు, ఆధార్ నెంబర్లు, మొబైల్ నెంబర్, చిరునామా వివరాలు తప్పనిసరి ఉండేలా చూసుకోవాలన్నారు. దీనివల్ల డేటా ఎంట్రీ సమయంలో ఇబ్బందులకు ఆస్కారం ఉండదని కలెక్టర్ సూచించారు. గ్రామసభలు నిర్వహించే సమయంలో తప్పనిసరిగా తగిన నీడ, తాగునీటి వసతి వంటి మౌలిక సదుపాయాలు తప్పనిసరి ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలకు సంబంధించి అర్హత కలిగిన చిట్టచివరి కుటుంబానికి సైతం లబ్ధి చేకూర్చాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, ఈ విషయంలో ఎలాంటి అనుమానాలు, అపోహలకు తావులేదన్నారు. జిల్లా లో ఎంతమంది అర్హులు ఉంటే, అంత మందికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు కేటాయించడం జరుగుతుందని స్పష్టం చేశారు. గ్రామసభ ద్వారా చదివి వినిపించిన జాబితా ప్రాథమికమైనదనీ, అర్హులై వుండి జాబితాలో పేరు రానివారు గ్రామసభలో దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి నరేందర్ రెడ్డి ,నాగర్ కర్నూల్ మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు, ఎంపీడీవో కోటేశ్వర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం మీద ఇంత వ్యతిరేకత ఎన్నడు చూడలేదు



**కోస్గి మేజర్ న్యూస్:** తెలంగాణ లో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మునుపెన్నడూ లేనంత వ్యతిరేకత మూటగట్టుకుంది మాజీ గ్రంథాలయ చైర్మన్ శ్యాసం రామకృష్ణ,నాయకులు వెంకట్ నర్సిములు,కోనేరు సాయిలు అన్నారు.బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వంపై నమ్మకం లేకనే గ్రామ సభలకు ప్రజలు రావడం లేదని అన్నారు. ఆరు గ్యారెంటీలలో ఏ ఒక్క గ్యారెంటీ అమలు కాక పోవడం వల్ల ప్రజలు ప్రభుత్వం పై విరక్తితో ఉన్నారని అన్నారు. ప్రభుత్వం0 ఇచ్చిన హామీలను ప్రజలకు చేర్చే వరకు కాంగ్రెస్ ప్రభుత్వా తీరును ఎండగడుతామని అన్నారు.ఒకవైపు గ్రామ సభలు జరుగుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశాలకు వెళ్లడం ఎంతవరకు న్యాయమని అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జనార్ధన్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, రుక్మప్ప, రుద్రప్ప, మోహన్ గౌడ్, కోనేరు సాయప్ప, బాలాజీ, కటికే నర్సింలు, కెరెల్లి రాజు, సంపల్లి చెన్నకేశవులు,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక



**కోస్గి మేజర్ న్యూస్:**కోస్గి మండల ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఎన్నుకునట్లు నారాయణపేట జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు గోనెపాటి కళ్యాణ మాదిగ తెలిపారు.బుధవారం కోస్గి మండల కేంద్రంలో కమిటీని నియామకం చేసినట్లు ఆయన తెలిపారు. ఎమ్మార్పీఎస్ కోస్గి మండల అధ్యక్షులుగా కొత్తపల్లి కనకప్ప, ఉపాధ్యక్షులుగా నాగళ్ళ లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శిగా భక్తిమల్ల బాలయ్య,కార్యదర్శిగా అంజిలప్ప, ప్రచార కార్యదర్శిగా కొండయ్య, కోశాధికారిగా గుర్రాల కృష్ణయ్య,తదితరులను కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని అన్నారు.అనంతరం లక్ష డబ్బులు జిల్లా అధ్యక్షులు ప్రమోద్ మాదిగ, లక్ష డబ్బుల ప్రధాన కార్యదర్శి బర్ర గళ్ళకృష్ణ, కోస్గి మండల మాజీ అధ్యక్షులు వెంకటయ్య,కోస్గి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దహన సంస్కారాలకు 9000 రూపాయలు అందజేత.... మాజీ సర్పంచ్ మహేశ్వరమ్మ మహేశ్వర్ రెడ్డి.



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల పరిధిలోని కల్వాల గ్రామానికి చెందిన ఎస్సి నర్సింహులు (నల్లాల నరసింహ) అనారోగ్యానికి గురై స్వర్గస్తులైనారు. ఎన్నో సంవత్సరాలుగా కాల్వాల్ గ్రామానికి నీటి సరఫరా చేసేవాడు, నీటి సరఫరా విషయంలో చాలా అనుభవం గల వ్యక్తి, చాలా నిరుపేద కుటుంబం, నరసింహ కు భార్య వెంకటమ్మ ఒక కుమారుడు కూతురు కలరు కుటుంబానికి పెద్ద దిక్కు అయిన నరసింహ మరణం కుటుంబస్తులను మరియు గ్రామస్తులను శోభసంద్రంలో ముంచేసింది. ఈ విషయం తెలుసుకున్న కల్వాల్ గ్రామ మాజీ సర్పంచ్ మహేశ్వరమ మహేశ్వర్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి నరసింహ భార్య అయిన వెంకటమ్మకు దహన సంస్కారాలకు 9000 వేల రూపాయలు, అందజేశారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆంజనేయులు, ఏర్పుల అంజన్న, కె రాము గౌడ్, సిద్ధం రామ్ గౌడు, దాసరి గోపి, మిల్లర్ నరసింహులు, బోయ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన బాలుడు కేసు నమోదు



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** బాలుడు తప్పిపోయిన ఘటన మండల పరిధిలోని లోకిరేవు గ్రామంలో జరిగింది.నవాబుపేట్ ఎస్ఐ విక్రమ్ తెలిపిన వివరాలు ప్రకారం,లోకిరేవు గ్రామానికి చెందిన ఎరుకలి రామచంద్రయ్య కుమారుడు ఎరుకలి గౌతమ్(14)ఈనెల19నఉదయం తన చెల్లెలైన ఎరుకలి ఈశ్వరమ్మ అమిస్తాపూర్ గ్రామానికి వెళుతున్నట్లు,గౌతమ్ చెప్పాడని,కానీతన చెల్లి దగ్గరికి తన కుమారుడు వెళ్లలేదని ఫోను ద్వారా సమాచారం తెలుసుకున్న రామచంద్రయ్య తన బంధువులకు ఇరుగుపొరుగు వారిని తెలుసుకున్న గౌతమ్ ఆచూకీ లభించనందున బుధవారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు,కేసు నమోదు చేసుకున్నామని దర్యాప్తు చేస్తామని ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం తాడిపర్తి గ్రామానికి చెందిన ముచ్చుమర్రి పెద్ద నాగయ్య మృతి చెందడంతో ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆర్థిక సహాయం కింద 5000 రూపాయలు పంపించగా కాంగ్రెస్ నాయకులు ఆ కుటుంబానికి అందజేశారు మృతి చెందిన విషయాన్ని మాజీ సర్పంచ్ లోకా రెడ్డి ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలారెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవతా దృక్పథంతో రూపాయలను పంపించగా నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో గంధం వంశీకృష్ణ ముచ్చుమర్రి వెంకటయ్య కందూర్ తిరుపతయ్య గొల్ల నాగశేషి అంకుర్ నరసింహ రాజు హసన్ లాజర్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ తదితరులున్నారు.

## బాధిత కుటుంబానికి చిన్నారెడ్డి ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం తాడిపర్తి గ్రామానికి చెందిన ముచ్చుమర్రి పెద్ద నాగయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి చిన్నారెడ్డి ఏఐపిసి స్టేట కోఆర్డినేటర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి లు మానవతా దృక్పథంతో 5000 రూపాయలు పంపించగా గ్రామ కాంగ్రెస్ నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండ్రాది గణేష్ గౌడ్ మాజీ సర్పంచి జోగు శాంతన్న హలీం పాషా ఖురాన్ బుడ్డయ్య తదితరులు ఉన్నారు.

## డైయల్ యువర్ డిఎం కార్యక్రమానికి విశేష స్పందన




**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రమైన బస్సు డిపోలో డిపో మేనేజర్ లావణ్య బుదవారం రోజు నిర్వహించిన డైయల్ యువర్ డియం కార్యక్రమానికి విశేష స్పందన లభించినట్లు డిపో మేనేజర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో కోస్గి నారాయణపేట డిపోల నుండి 11 వినేతలు వచ్చియని అన్నారు. నారాయణపేట నుండి వయా ఉట్కూర్ పులిమామిడి ద్వారా హైదరాబాద్ బస్ సర్వీస్ నడిపించాలి పల్లె వెలుగు బస్సులు స్టేజీల వద్ద సరిగా ఆపడం లేదు అని పిర్యాదు రాగా లోకుర్తి నుండి మద్దూర్ కు అదనపు ట్రిప్పులు వేయాలి అలాగే నారాయణపేట నుండి వయా ఆశన్ పల్లి ద్వారా ఉదయం సాయంత్రం ట్రిప్పులు ఉన్నాయి అదనపు ట్రిప్పుల కోసం కోరారని స్కూల్ బస్సులు రెగ్యులర్గా నడిపించాలని కోసిగి నుండి కొడంగల్ మీదుగా గుల్బర్గా వరకు బస్సు సర్వీసు నడిపించాలని , కోసిగి నుండి వయా పల్లెర్ల ద్వారా మద్దూరు వరకు మధ్యాహ్నం సమయాల్లో రెండు ట్రిప్పులు వేయాలి హైదరాబాద్ నుండి కోస్గికి రాత్రి 7:30 గంటలకు అదనపు ట్రిప్పు వేయాలని ప్రయాణీకులు కోరగా డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించి ప్రజల కోసం అన్ని విధాలుగా త్వరలో పై అధికారుల తో సమీక్షించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్త అకాల మరణం

### అండగా ఉంటామని ఆర్థిక సహాయం చేసిన శాసన సభ్యురాలు డాక్టర్"చిట్టెం పర్ణిక రెడ్డి



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కానుకుర్తి గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్త చాకలి మొగులప్ప అకాల మరణం చెందారు.వారి కుటుంబానికి తీరని లోటు చాలా బాధాకరం. కార్యకర్త అకాల మరణం ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లడం,తద్వారా బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది.అలాగే దహన సంస్కారాలకు గాను 15000/- ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దామరగిద్ద మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాల్ రెడ్డి, కానుకుర్తి మాజీ ఎంపీటీసీ మోనసపురం బసవరాజు,ఖాజామియా ,వెంకట్ రామ్ రెడ్డి, %ు% రఘు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** పట్టణ శివారులోని దామరగిద్ద రోడ్డులో బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సుభాష్ రోడ్డు మోసట్ కు చెందిన గజ్జెలి రాకేష్ (28) స్పాట్లో మృతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం మినీ డీసీఎం వ్యాన్, ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా డీకొన్నాయని ఘటనలో రాకేష్ తలకు తీవ్రమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు అని అన్నారు. ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు.

## గ్రామ పంచాయతీ కార్మికుడు మృతి

### నివాళులర్పించిన సిఐటియు మండల కార్యదర్శి జోషి



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మల్రెడ్డిపల్లి గ్రామపంచాయతీ కార్మికుడు పిడ్డేమోళ్ల లాలప్ప అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి జోషి భౌతికయానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ లాలప్ప కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ప్రభుత్వం వారి కుటుంబాన్ని ఆదుకోవాలని, ఇలాంటి గ్రామపంచాయతీ కార్మికులు చనిపోతే ఎక్స్ గ్రేషియా కింద పది లక్షల రూపాయలు ఇచ్చి దహన సంస్కారాల ఖర్చులకు 50వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.అలాగే వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని అన్నారు.గ్రామపంచాయతీ సెక్రెటరీ ద్వారా దహన సంస్కారాల కోసం పదివేల రూపాయలు అలాగే ఒక నెల జీతం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి చంద్రప్ప ,గ్రామపంచాయతీ వర్కర్లు బాబు ,మాణిక్యప్ప ,మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సన్న వడ్లకు బోనస్ బకాయి డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేయాలని వినతి



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ముస్తాపేట గ్రామానికి చెందిన రైతు సంఘం కార్యదర్శి అంజిలయ్య గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టర్ ఏఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం ఎన్నికల హామీల్లో రైతులకు ఇచ్చిన హామీల్లో ప్రధానమైంది సన్న రకాల వడ్లు పండించిన రైతులకు క్వింటల్ కు రూ 500/లు బోనస్ ఇస్తామన్నా హామీ మేరకు వడ్లు అమ్ముకున్న రైతులకు నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు బోనస్ డబ్బులు రైతుల ఖాతాల్లో జమచేయలేదు.వెంటనే వెంటనే రైతుల ఖాతాల్లో జమాచేయాలనీ కోరారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అశోక్, అంజిలయ్య గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు బకాయి పడ్డ బోనస్ డబ్బులు రైతుల ఖాతాల్లో జామచేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమం లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు 12,500 సహాయం చేసినా కాంగ్రెస్ నాయకులు ....



**నర్వ మేజర్ న్యూస్:** నిరుపేద కుటుంబానికి చెందిన ఎస్సీ నరసింహ (నల్లాల నరసింహ) 45 అనారోగ్యానికి గురై మరణించడం జరిగింది. ఎన్నో సంవత్సరాలుగా కల్వల గ్రామానికి నీటి సరఫరా చేసేవాడు, నీటి సరపర విషయంలో చాలా అనుభవం గల వ్యక్తి కుటుంబానికి పెద్దదిక్కు ఒకడే ఈయనకు భార్య వెంకటమ్మ ఒక కుమారుడు కూతురు గలరు. అందరితో కలిసి మెలిసి ప్రేమగా మెలిగేవాడు,కుటుంబస్తులు మరియు గ్రామస్థులు నరసింహ అకాల మరణం మరువలేనిది అన్ని అన్నారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, నరసింహ అంత్యక్రియలకు భార్య అయిన వెంకటమ్మ కు 12500 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని ప్రభుత్వ పరంగా సహాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రాకేష్, మాజీ ఎంపిటిసి సుధాకర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, డబ్బా నర్సింలు, విజయ్, బబ్లు, జయప్ప, సిందం రాజు, చిన్న బాలకృష్ణయ్య, శ్రీనివాసులు, గణేష్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అందంగా అంగన్వాడీ కేంద్రం ఎంతో మందికి ఆదర్శంగా నిలిచిన యువత




**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఉల్లిగుండం గ్రామంలో అంగన్వాడి కేంద్రం భవనం ఎన్నో ఏళ్లుగా సున్నం పెయింటింగ్ కు నోచుకోలేదు.ఎవరు కూడా పట్టించుకోలేదు. ఏదో పాడుబడ్డ భవనంల ఉండేది.ఇది గమనించిన గ్రామ స్పోర్ట్స్ టీమ్ యువత అందరు కలిసి వారే సొంతంగా కొంత డబ్బు జమ చేసుకుని పెయింటింగ్ కొనుకొచ్చి వారే స్వయంగా అంగన్వాడి భవనానికి పెయింటింగ్ వేశారు.ఇది గమనించిన స్థానికులు యువతని ప్రశంసిస్తున్నారు.తాము చదువుకున్న అంగన్వాడి పాఠశాలను ఈ పరిస్థితిలో ఉండడం,చూసి యువత ఇలా పాత భవనాన్ని ఒక కొత్త భవనంగా పెయింటింగ్ తో అందంగా తీర్చిదిద్దారు.ఎంతో మందికి ఆదర్శంగా నిలిచిన ఆ యువతకు అభినందనలు , ధన్యవాదాలు తెలియజేశారు.

### శివ స్వాములకు అన్నదానానికి నిత్యావసర సరుకులు అందజేసిన ఫ్రెండ్స్ యువజన సంఘం సభ్యులు సయ్యద్ గూడూషా



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండలం కొన్నూరు గ్రామానికి చెందిన ఫ్రెండ్స్ యువజన సంఘం సభ్యులు ముస్లిం నాయకులు సయ్యద్ గూడుషా శివ స్వాములకు మండల దీక్ష కు సడిపడే అన్నదానానికి నిత్యవసరకులు అందజేశారు. గుడిషా మాట్లాడుతూ శివ స్వాములకు అన్నదానం చేసే అవకాశం నాకు దొరికినందుకు చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు నందిమల్ల శ్రీనివాసులు, కన్వీనర్ సుంకాల కుర్మన్న, ప్రెసిడెంట్ రవీందర్ యాదవ్, జనరల్ సెక్రెటరీ, అశోక్, సీనియర్ నాయకులు మహేష్, కిరణ్, కృష్ణ, మొగిలన్న, దొరబాబు, మురళి, బాల్మియా, చంద్రయ్య, బొగ్గు పెంటన్న, బాలరాజు, శివ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## జడ్చర్ల పట్టణంలో కొనసాగిన వార్డు సభలు



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా జడ్చర్ల మూడో వార్డు 14వ వార్డు 24వ వార్డులలో బుధవారం వార్డు సభలను నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ జి లక్ష్మారెడ్డి, మునిసిపల్ చైర్పర్సన్ కోనేటి పుష్పలత, పద్మ 24వ వార్డు కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి, 3వ వార్డు కౌన్సిలర్ సతీష్ ముదిరాజ్ నేతృతంలో అర్హులైన దరఖాస్తు దారుల పేర్లను ప్రకటించారు. దరఖాస్తు చేసుకున్న తమ పేర్లు జాబితాలో రాని వాళ్ళ నుండి కొత్తగా దరఖాస్తులను స్వీకరించారు. ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆందోళన చెందవలసిన అవసరం లేదని, అర్హులందరికీ పథకాలు అందుతాయని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ శివకుమార్, నరసింహులు, మాజీ ఎంపిటిసి సభ్యులు అశోక్ యాదవ్, 3వ వార్డు ఇందిరమ్మ కమిటీ సభ్యులు అనంత కిషన్, రఘు, అశోక్ రెడ్డి, వార్డ్ ఆఫీసర్ కృష్ణయ్య, 14వ వార్డు ఇందిరమ్మ కమిటీ సభ్యులు మల్లిఖార్జున్, సత్యనారాయణ, పద్మ, లక్ష్మమ్మ, త్రైసిన్, పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు స్వప్న, సీనియర్ నాయకులు ఎర్ర ఆనంద్, శాంతయ్య, రాజు, జగదీష్, 24 వ వార్డులో పట్టణ సిఐ ఆదిరెడ్డి, కౌన్సిలర్ నందకిషోర్ గౌడ్ పాల్గొన్నారు.

## పేదలకు సంక్షేమం అందజేయడమే లక్ష్యం అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ



**మల్దకల్ మేజర్ న్యూస్ :** పేద ప్రజలకు సంక్షేమ అభివృద్ధి పనులు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. మల్దకల్ మండలం పరిధిలోని బుధవారం తాటికుంట గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులను అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారుడికి అందజేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జుబేర్ మొహిద్దిన్, ఎంపీడీఓ ఆంజనేయ రెడ్డి, మాజీ ఎంపీపీ తాటికుంట మధుసూదన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు



**కొత్తపల్లి మేజర్ న్యూస్ :** అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం లక్ష్యంగా గ్రామసభలను నిర్వహిస్తున్నామని స్పెషల్ ఆఫీసర్ సంగీత రావు తెలిపారు. కొత్తపల్లి మండలంలోని పెద్దాపూర్ గ్రామపంచాయతీ వద్ద బుధవారం ప్రజాపాలన గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శ్రావణ్ కుమార్, ఎం ఏ ఓ రమేష్, ఏఈఓ మోహన్ రెడ్డి గ్రామపంచా సెక్రెటరీ నెహ్రు నాయక్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అర్హతలు అందరికీ ప్రభుత్వ పథకాలు



**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్:** అర్హతలు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలనలో భాగంగా చేపట్టిన రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల లబ్ధిదారుల ఎంపికపై ఈనెల21నుండి24వరకు గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుంది.బుధవారం మండల పరిధిలోని పలు గ్రామాలలో పలు గ్రామాలలో గ్రామ సభలు జరిగాయి,పోమాల్ లో జరిగిన గ్రామసభకు స్పెషల్ ఆఫీసర్ మొతీం.%ఖశీ% నరేందర్. సర్వే గోపాల్. మండల అధ్యక్షులు కేఎం నారాయణ. మాజీ ఎంపీపీ. రంగ్య. జనరల్ సెక్రటరీ రాఘవేందర్ రెడ్డి. లక్ష్మీకాంత్ రెడ్డి. బాలరాజ్. వెంకట్ రాములు. చంద్రయ్య. గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్టియుటిఎస్ డైరీ అందజేత



**కృష్ణ మేజర్ న్యూస్ :** పిఆర్టియుటిఎస్ జిల్లా అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, మండల అధ్యక్షులు దండు శేఖర్ అధ్వర్యంలో బుధవారం మండలంలోని మండల విద్యాశాఖాధికారి నిజాముద్దీన్, జీహెచ్ఎం గణేష్ సింగ్ లకు పిఆర్టియుటిఎస్ 2025 సంవత్సరం డైరీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియుటిఎస్ మండల గౌరవ అధ్యక్షులు నల్లే శివరాజ్,ప్రధాన కార్యదర్శి యంఆర్ అజయ్, కార్యదర్శి రామకృష్ణ, రాష్ట్ర, జిల్లా బాధ్యులు విదుర్ కుమార్,విరుపాక్షప్ప పాటిల్,యం.శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## దేశ స్వతంత్ర పోరాటంలో కమ్యూనిస్టుల 100 సంవత్సరాల చరిత్ర గల పార్టీ

### - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహా




**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** సిపిఐ జిల్లా కౌన్సిల్ లో సిపిఐ జిల్లా కృష్ణ యాదవ్ అధ్యక్షతన సిపిఐ జిల్లా కార్యాలయంలో ( సురవరం వెంకట్రామరెడ్డి భవన్ భవన్) బుధవారం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం. బాల నరసింహ సభలో వారు మాట్లాడుతూ ,దేశ స్వాతంత్ర పోరాటంలో దేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని కమ్యూనిస్టులు ఎన్నో నిర్బంధాలు ఎదుర్కొని కాన్పూర్, పేషవారు, మీరట్ కుట్ర కేసులతో జైలు జీవితం గడిపారని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు, దేశ స్వాతంత్ర పోరాటంలో సంబంధం లేని వ్యక్తులు హిందుత్వ ఎజెండాతో దేశంలో మత రాజకీయాలకు పాల్పడుతున్నారని వారి సందర్భంగా ఎద్దేవ చేశారు, తమ అధికారాన్ని రాష్ట్రాలకు విస్తరించాలని కుట్రలో భాగంగా రాష్ట్రాల హక్కులను కాలరాస్తున్నారు. దేశంలో పేద వర్గాల కోసం కమ్యూనిస్టు పార్టీ త్యాగాలు చేసిందని, పార్టీ ఆవిర్భావంచి నేటికీ వంద సంవత్సరాలు అవుతున్న శ్రామిక రైతు కార్మిక విద్యార్థి యువజన పక్షాన నేటికీ నిలబడి మొనగాడైన పాత్ర నిర్వహిస్తుందని వారన్నారు. ఆనాటి కమ్యూనిస్టు వీర యోధుల వారసులుగా పార్టీ శ్రేణులు జిల్లాలో విస్తరించడానికి కృషి చేయాలని సందర్భంగా వారు అన్నారు. పేదల పక్షాన నిరంతరం బలమైన పోరాటాలు వర్గ ప్రయోజనాల కోసం నిర్వహించాలని వారు అన్నారు. భూమికోసం భుక్తి కోసం వెట్టి చకిరి విముక్తి కోసం నిజామును గద్దించిన ఘనత సిపిఐ ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ బి బాలకిషన్ జిల్లా కార్యవర్గ సభ్యులు పరమేష్ గౌడ్. సురేష్. కొండపల్లి రాము. అల్వాల్ రెడ్డి. జిల్లా కౌన్సిల్ నాయకులు కృష్ణ యాదవ్, రాజు, కొటకదిర నరసింహ, మహిళా నాయకురాలు పద్మావతి, సత్యనారాయణ రెడ్డి, భాష, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలి.



**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని బిజ్వారం గ్రామంలో బుధవారం హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. హెల్పింగ్ హ్యాండ్స్ చారిటబుల్ ట్రస్టు మెటీరియల్ పంపిణీ కార్యక్రమం ఉన్నత పాఠశాలలో హెచ్ఎం జి. మహేష్ అధ్యక్షన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రస్ట్ వ్యవస్థాపకులు రత్న సింహారెడ్డి పాల్గొని, బిజ్వారం హైస్కూల్లో చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు రత్నసింహారెడ్డి, స్కూల్ హెచ్ఎం మహేష్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రత్న సింహారెడ్డి మాట్లాడుతూ గద్వాల నియోజకవర్గంలోని అన్ని ఉన్నత పాఠశాలలో చదువుకునే పదో తరగతి విద్యార్థులకు మా ట్రస్టు తరపున ఉచితంగా విద్యార్థులకు మెటీరియర్ ను తయారుచేసి అందించడం జరుగుతుంది. నిన్ను ఈ ప్రపంచంలో ఒక వ్యక్తిగా శక్తిగా నేర్పించేది ఒక చదివే, మంచిగా చదువుకొని పై స్థాయికి పోతే ఈ ప్రపంచమే నీ దగ్గరికి వచ్చి నిలబడుతుందన్నారు. అలాగే ఇకముందు కూడా పేద విద్యార్థులకు మా ట్రస్ట్ తరఫున ఇదే విధమైన సహాయ సహకారం అందిస్తామని తెలియజేశారు. హై స్కూల్ హెచ్ఎం మహేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతా విద్యార్థుల కోసం నాణ్యమైన మెటీరియల్ ను ఎంతో ఖర్చుతో తయారుచేసి ప్రతి గ్రామానికి తిరిగి ప్రతి విద్యార్థికి అందజేయడం. చాలా అభినందించాల్సిన విషయమాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణ వర్ధన్ రెడ్డి, రాగి మాన్ తిమ్మారెడ్డి, కమ్మరి విష్ణు, గోవిందు, తెలుగు ప్రతాప్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఎబివిపి ఆధ్వర్యంలో క్రీడోత్సవ్ పోస్టర్ విడుదల



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో బుధవారం క్రీడోత్సవ్ 2025 పోస్టర్ ను విడుదల చేసారు.జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, రవి తేజ జూనియర్ కళాశాల, మరియు పద్మావతి జూనియర్ కళాశాల, విశ్వవికాస్ డిగ్రీ కళాశాలలో క్రీడోత్సవ్ పోస్టర్ విడుదల చేశారు.ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కేల్ కన్వీనర్ రమేష్ మాట్లాడుతూ, విద్యార్థుల శారీరక మరియు మానసిక దృఢతకు క్రీడలు ఎంతో అవసరమని అన్నారు. క్రీడలు విద్యార్థుల సర్వాంగ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయని, క్రమశిక్షణ, పోరాటపటిమ, జట్టు స్ఫూర్తి, సమరసత భావనలను అభివృద్ధి చేసేలా క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు.ఖేలో భారత్ పేరుతో దేశవ్యాప్తంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చేపట్టిన ఈ కార్యక్రమంలో గ్రామీణ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు క్రీడలపై ఆసక్తి ఉన్న విద్యార్థులను ప్రోత్సహిస్తూ, గెలుపోటములను పరిచయం చేసి, వారి జీవిత లక్ష్యాలను సాధించేందుకు సహాయపడడం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకల సందర్భంగా ఈ క్రీడా కార్యక్రమాలు నిర్వహించబడతాయని అన్నారు. కళాశాలలు మరియు పాఠశాలల నుండి పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని ఈ క్రీడోత్సవాలను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య వర్గ సభ్యుడు బంగారు బాబు, సోషల్ మీడియా ఇన్చార్జ్ ప్రసాద్, సంయుక్త కార్యదర్శి శివ,శివ సన్ని,మహేష్, రమేష్ లోకేష్, రాఘవేందర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ ప్రజా చైతన్య బస్ యాత్ర 5వ రోజు వనపర్తి జిల్లాకు చేరుకుంది

### - బస్సు యాత్ర సభ్యులకు సంఘీభావం తెలిపిన ముదిరాజ్ సంఘం నాయకులు



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** ముదిరాజ్ ప్రజా చైతన్య బస్సు యాత్ర ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రస్తుత వనపర్తి జిల్లాకు చేరింది వనపర్తి నియోజకవర్గంలో ఉన్న వివిధ మండలాలకు చెందిన ముదిరాజ్ నాయకులు వచ్చి యాత్ర సభ్యులకు సంఘీభావం తెలిపారు. అనంతరం స్థానిక ముదిరాజ్ సంఘాల జిల్లా ముఖ్య నాయకులు లక్ష్మయ్య వాకిటి శ్రీధర్ , బోలేమిని రాములు పుట్ట బలరాజు చంద్రమౌళి వివిధ పార్టీల రాజకీయ నాయకులు మాట్లడుతూ ముదిరాజుల యొక్క ప్రధాన డిమాండ్లు అయినటు వంటి %దీజ –ఐ% నుండి %దీజ –ూ% లోకి రాకపోవడం వల్ల ప్రస్తుతం జరుగుతున్న ఆర్థిక నష్టాలను సామాజిక వెనకబాటు తనం రాజకీయ వెనకబాటు తనం గూర్చి చెపూ వాటి రూపుమాపాలనే ఉద్దేశ్యంతో యాత్ర చేస్తున్నరని, దానికి యువ ముదిరాజుల తోడ్పాటు ఎంతో కీలకమన్నారు. తర్వాత రాష్ట్ర ప్రభుత్వంను ఉద్దేశించి పండగ సాయన్న జయంతి %ఉ% వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని వేదిక నుండీ కోరడం జరిగింది..అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్క పార్టీ కూడా ముదిరాజ్ సోదర, సోదరీమణులకు ఖచ్చితంగా అధిక సంఖ్యలో టికెట్లు కేటాయించాలని డిమాండ్ చేయటం జరిగింది. యాత్రకు సంఘీభావం తెలుపుతూ సహకరించిన కుల పెద్దలు వివిధ పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ బస్ యాత్రలో డాక్టర్. శివ ముదిరాజ్, బ్రహ్మం ముదిరాజ్ , సాయికిరణ్ ముదిరాజ్, మహేష్ బాబు ముదిరాజ్, దశరథం ముదిరాజ్, మురళి ముదిరాజ్,శ్రీనివాస్ ముదిరాజ్ రాగి వేణు జానంపేట శ్రీను జె బి వెంకట్ శివ రాజేష్ తెలుగు శివ క్రిష్ణయ్య లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ సర్పంచ్ పద్మ శ్రీను నాయక్



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** జిల్లా మాజీ డిసిసి అధికార ప్రతినిధి,కాంగ్రెస్ పార్టీ నవాబుపేట్ మండల ఇన్చార్జ్ దుష్యంత్ రెడ్డి సమక్షంలో,కాకర్జలతండా మాజీ సర్పంచ్ పద్మ శ్రీనివాస్ నాయక్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.ఈసందర్భంగా శ్రీను నాయక్ మాట్లాడుతూ ప్రజా పాలనలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పలు అభివృద్ధి పనులకు ఆకర్షతులై పార్టీలో చేరడం జరిగిందని,గత పది సమత్సరాల బిఆర్ఎస్ పాలనలో పేద ప్రజలు చాలా నష్టపోయారని గుర్తు చేశారు,ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నీరటి రాంచంద్రయ్యా,నవాబుపేట్ మార్కెట్ చైర్మన్ హరలింగం,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కారుకొండ భూపాల్ రెడ్డి,దేపల్లి వెంకటేష్ గౌడ్,కొల్లూరు వాసు యాదవ్,కొండాపూర్ మాజీ ఎంపీటీసీ జ్యోతి అంబదాస్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నీలకంఠ,స్థానిక మండల సీనియర్ నాయకులు రాగువిర్ శర్మ,మార్కెట్ వెంకటేష్ యాదవ్,నరేష్,వెంకటేష్,గ్రామస్థులు,సంతోస్,శంకర్ నాయక్,ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.

## రంగాపూర్ నిరంజన్ షావలి దర్గా జాతర ఉత్సవాల నుండి లెక్కింపు.



**అచ్చంపేట, మేజర్ న్యూస్ :** అచ్చంపేట మండల పరిధిలో గల రంగాపూర్ గ్రామంలో వెలసిన నిరంజన్ షావలి దర్గా ఉత్సవాల జాతర ఈనెల 16 నుండి ప్రారంభమైంది. భక్తుల అధిక సంఖ్యలో తరలివచ్చి దర్గాను దర్శించుకుని కానుకలు సమర్పించారు. ఈ సందర్భంగా ఐదు రోజులుగా భక్తుల సమర్పించుకున్న కానుకలు ఉండి లెక్కింపును దర్గా కమిటీ సభ్యులు లెక్కించారు ఐదు రోజుల హుండీ ఆదాయం 3,80, 390 రూపాయలు దర్గాకు ఆదాయం వచ్చినట్లు దర్గా కమిటీ సభ్యులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## గిరిజన విద్యార్థుల దీక్షకు సంఘీభావం



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని టిటిడి కళ్యాణ మండపం వద్ద గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిరాహార దీక్షకు మాజీ మంత్రివర్యులు వి శ్రీనివాస్ గౌడ్ హాజరై, సంపూర్ణ మద్దతు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు వి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో తలపెట్టిన డిమాండ్లు రాష్ట్ర ప్రభుత్వ మంత్రివర్గంలో లంబాడి సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇవ్వాలి. సంత్ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజు జయంతి రోజును సెలవు దినంగా పరిగణించాలి, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థుల పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేసి బాల బాలికల కళాశాల వసతి గృహాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలి. తాండాలను ప్రత్యేక రెవిన్యూ గ్రామపంచాయతీలుగా గుర్తించి ఒక్కొక్క గ్రామపంచాయతీ అభివృద్ధికి ఐదు కోట్లు కేటాయించాలి అనే న్యాయపరమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీందర్ నాయక్, ప్రతాప్ నాయక్, సంజీవ్ నాయక్, లక్ష్మణ్ నాయక్, కిషన్ పవర్, రెహమాన్, శ్రీనివాస్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## బాలికల రక్షణకై ప్రభుత్వం కట్టుబడి ఉంది ప్రధానోపాధ్యాయులు సురేష్



**మల్దకల్ మేజర్ న్యూస్:** భరోసా సెంటర్ గద్వాల వారు బుధవారం మల్దకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విచ్చేసి బాలికల రక్షణకై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వారి రక్షణకై ఏర్పాటు చేయబడిన వివిధ చట్టాల గురించి విద్యార్థినులకు తెలియజేశారు. బాలికలు లైంగిక వేధింపులకు గురి కాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను విపులముగా వివరించారు. పోక్సో చట్టం గురించి పూర్తిగా వివరించారు. 1098,108 టోల్ ఫ్రీలను ఉపయోగించి రక్షణ పొందవచ్చని వారు తెలియచేసారు. ఈ కార్యక్రమములో భరోసా కేంద్ర అధికారులు శిరీష,శ్వేత, ఉపాద్యాయులు, ఉపాధ్యాయినీలు పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వ సభల్లా లేవు... కాంగ్రెస్ సభల్లా ఉన్నాయి బీజేపీ నర్వ మండల అధ్యక్షులు తిలేటి అజిత్ సింహారెడ్డి



**నర్వ మేజర్ న్యూస్:** ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాల కోసం నిర్వహిస్తున్న గ్రామ సభలు, ప్రభుత్వ సభలుగా, లేవని కాంగ్రెస్ సభలుగా ఉన్నాయని నర్వ మండల బిజెపి అధ్యక్షుడు అజిత్ సింహారెడ్డి ఒక ప్రకటనలో విమర్శించారు. ప్రభుత్వ ప్రవేశ పెట్టె 4 పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, రైతు బరోసా కార్యక్రమలపై నర్వ మండలంలోని రాయకోడు, యాంకి, కల్వాల్, కొత్తపల్లి గ్రామాలలో నిర్వహించిన గ్రామ సభల్లో వేదిక పై అధికారులతో పాటు కాంగ్రెస్ నాయకులు కూర్చొని ప్రోటోకాల్ కు విరుద్ధంగా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమని తలపించే విదంగా అధికారులు నడుచుకోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకులు అధికార ధర్పన్ని వీడి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఈ పథకాలు వారింపచేసెల ప్రభుత్వంపై ఒత్తిడి చేసి మీచిత్త సుద్దిని చాటుకోవాలని అన్నారు. అధికారులు ఇలాంటి తప్పిదలు చేయకుండా చూడాలని అన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన రైతు రుణ మాఫీ దేశానికే ఆదర్శం...

**- ఆరు గ్యారంటీలను పారదర్శకంగా అమలు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం...**

**- నిజమైన లబ్ధిదారులను అన్ని విధాలుగా ఆదుకుంటాం..**

**- రుణమాఫీ పథకం ద్వారా రాష్ట్రంలో 23 లక్షల మంది రైతులు లబ్ధి పొందారు..**

**- గణతంత్ర దినోత్సవం రోజు మరో నాలుగు సంక్షేమ పథకాలను ప్రారంభించనున్న ముఖ్యమంత్రి..**





**వనపర్తి ప్రతినిది మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన రైతు రుణ మాఫీ యావత్ దేశానికే ఆదర్శం అని ఎంఎల్ఏ తూడి మేఘా రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో గల 14వ వార్డులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాల్యం దశలో విద్యను అభ్యసించిన పాఠశాలను 70 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్నామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి తెలిపారు. బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని 14వ వార్డుతో పాటు పలు వార్డుల్లో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి తో కలిసి ప్రజా పాలన వార్డు సభల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరు పూర్తి పారదర్శకంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల లబ్ది చేకూర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వనపర్తి ఎమ్మెల్యే . జిల్లా కలెక్టర్ ఆదర్ష్ సురభి అన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం కోసం నిర్వహిస్తున్న గ్రామసభల రెండో రోజులో భాగంగా వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు బ్రహ్మంగారి వీధిలో వార్డ్ సభ నిర్వహించగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో పాటు స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. గ్రామ సభను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ సంక్షేమ పథకాల మంజూరు కోరుతూ ప్రజాపాలన సందర్భంగా ప్రజలు దరఖాస్తు చేసుకోగా అట్టి దరఖాస్తులను జనవరి 16 నుండి 20 వరకు అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించి అర్హులైన వారి జాబితాను సిద్ధం చేయడం జరిగిందన్నారు.రూపొందించిన జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉన్నాయా, ఇంకా అర్హత ఉన్న లబ్ధిదారులు ఎవరైనా ఉన్నారా అనే విషయాలను ప్రజల సమక్షంలో తెలుసుకోడానికి జనవరి 21 నుండి 24 వరకు గ్రామ సభలు, వార్డు సభలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకే అందాలనే ఉద్దేశ్యంతో అధికారులు క్షేత్రస్థాయిలో తిరిగి అర్హులైన వారి జాబితా రూపొందించడం జరిగిందన్నారు. ఈ జాబితాలో ఇంకా ఏమైనా మార్పు చేర్పులు ఉన్నాయా అనేది ప్రజల సమక్షంలో పెట్టీ ప్రజల అభిప్రాయాలు, సూచనలు తీసుకురావడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ వంటి ఈ నాలుగు పథకాలకు సంబంధించి అధికారులు గ్రామంలో సందర్శించి రూపొందించిన జాబితాలోని పేర్లను గ్రామ సభలో పంచాయతీ సెక్రటరీ చదివి వినిపిస్తున్నట్లు చెప్పారు. చదివిన జాబితాలో ఎవరైనా అర్హులు కానీ వారు ఉంటే గ్రామసభలో నే అభ్యంతరం చెప్పాలని అలాంటి వారి పేర్లు తొలగించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా అర్హత ఉండి ఇంకా పేర్లు రాని వారు ఎవరైనా ఉంటే మళ్ళీ దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి మంజూరు చేయడం జరుగుతుందన్నారు. లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ అని ఇంకా ఎవరైనా నిజమైన లబ్ధిదారులు ఉంటే గ్రామ సభలో కానీ మండలంలోని ప్రజాపాలన సేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను పార్టీలకతీతంగా, అత్యంత పారదర్శకంగా నిజమైన ప్రతి లబ్ధిదారునికి పథకం ఫలాలు అందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం, 5 లక్షల ఆరోగ్యశ్రీ నీ 10 లక్షలకు పెంచడం జరిగిందన్నారు. తర్వాత మరో రెండు గ్యారంటీ లు 200 యూనిట్ల వరకు పేదలకు ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మరో గ్యారంటీ అయిన రెండు లక్షల రైతు రుణమాఫీని ఒకేసారి 23 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటిల్లో భాగంగా జనవరి 26న రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా మరో 4 సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇళ్లు, భూమి లేని నిరుపేద కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇచ్చే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, సంవత్సరానికి 10 వేల నుండి 12 వేల రూపాయలకు పెంచిన రైతు భరోసా, కొత్త రేషన్ కార్డుల పంపిణీ వంటి సంక్షేమ పథకాలు ప్రారంభించబోతున్నారనీ తెలిపారు. ఈ సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకే అందే విధంగా గ్రామ సభలు పెట్టీ ప్రజల ఆమోదంతో అర్హులకే లబ్ది చేకూర్చేందుకు ఈ గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు మంజూరు చేయడం జరుగుతుందని, జాబితాలో పేర్లు లేవని దిగాలు పడాల్సిన పనిలేదని భరోసా ఇచ్చారు. పేర్లు లేని వారు గ్రామ సభలో కానీ, ప్రజాపాలన సేవా కేంద్రంలో కానీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆసరా పెన్షన్ 2000 నుండి 4000 లకు పెంచడం, పేద మహిళలకు రూ. 2500 ఆర్థిక సహాయం వంటి మరో రెండు హామీలు పెండింగ్ లో ఉన్నాయని, రాష్ట్ర ఆర్థిక స్థితిగతులు మెరుగుపడిన వెంటనే వాటిని సైతం అమలు చేయడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు త్వరలో చేపడతామని హామి ఇచ్చారు. 14వ వార్డులో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చదివిన పాఠశాల ఉందని, దాన్ని రూ. 70 కోట్లతో అభివృద్ధి చేసేందుకు సీఎం స్వయంగా వనపర్తి వచ్చి త్వరలోనే శంకుస్థాపనలు చేయనున్నట్లు చెప్పారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ నిజమైన అర్హత కలిగిన లబ్ధిదారులకే సంక్షేమ పథకాలు అందాలని గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే గ్రామ సభలోనే చెప్పాలని ప్రజలకు సూచించారు కార్యక్రమంలో ఆర్డిఓ సుబ్రహ్మణ్యం, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, స్థానిక కౌన్సిలర్ బ్రహ్మచారి, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం

**- ఈనెల 26 నుంచి అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు - ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**



**చారకొండ: మేజర్ న్యూస్ :** అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. తెలంగాణ ప్రజాప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలు అర్హులందరికి అందించేందుకే గ్రామాల్లో ప్రజాపాలన గ్రావ మ సభలు నిర్వహిస్తున్నట్లు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతువేదికలో జరిగిన ప్రజాపాలన గ్రామసభకు ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ ముఖ్యఅతిథులుగా హజరై మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్లు, రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులను గ్రామసభల ద్వారా గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఈనెల 26 నుంచి అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. కార్యక్రమంలో అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి మహేందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జమ్మికింది బాల్ రామ్ గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ జగన్ మోహన్, ఎంపీడీవో ఇసాక్రుసేన్, మిషన్ భగీరథ ఏఈ రితిష్, ఆర్ఐ భరత్, పంచాయతీ కార్యదర్శి గణేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నాయిని జైపాల్, కాంగ్రెస్మండల వర్కింగ్ ప్రసిడెంటులు పానుగంటి ఆంజయ్య, నాగేంద్ర, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు లక్ష్మయ్యగౌడ్, మాజీ ఎంపీటీసీ గ్వార లక్ష్మణ్, మండల కాంగ్రెస్ యూత్ ప్రసిడెంట్ గణేష్ గౌడ్, మండల మైనార్టీ అధ్యక్షుడు సత్తార్, జేసీబీ వెంకటయ్యగౌడ్, శంకర్ గౌడ్, గజ్జె కొండలయ్య గౌడ్, నరేందర్ రెడ్డి, గుండె శివగౌడ్, సందీప్ రెడ్డి, తిరుమలేష్, గోరేటి శివ, కుంభం కొండలయ్య తదితరులు పాల్గొన్నారు.

## అత్యుత్తమ నగరంగా పాలమూరు : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్ :** అత్యుత్తమ నగరంగా పాలమూరును అభివృద్ధి చేస్తామని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పట్టణం లోని 39 వ వార్డు లో సిసి రోడ్ బిటి రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ , ఇతర అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన ఒత్తిడి చేసి మహబూబ్ నగర్ ను మున్సిపల్ కార్పొరేషన్ గా తెచ్చుకోవడం జరిగిందని, గెజిట్ నోటిఫికేషన్ కూడా వచ్చిందని ఆయన చెప్పారు. మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ గా ఏర్పడి నందుకు అన్ని విధాలా అభివృద్ధి చేయడానికి 250 కోట్ల రూపాయల గ్రాంట్ ముఖ్యమంత్రి ని అడగడం జరిగిందని, ముఖ్యమంత్రి కూడా సానుకూలంగా స్పందించారని ఆయన చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి కూడా అధిక సంఖ్యలో నిధులు తెచ్చి పట్టణాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ఈ ఒక్క రోజు 7 కోట్ల 5 లక్షల 5 వేల రూపాయల విలువైన అభివృద్ధి పనులను శంకుస్థాపన చేసుకోవడంతో పాటు, కొన్ని అభివృద్ధి పనులను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. కేవలం సంవత్సరం లోపే 150 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేసుకోవడం జరిగిందని, ఖర్చు చేసే ప్రతి రూపాయి కూడా అభివృద్ధికి ఉపయోగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కౌన్సిలర్ రమాదేవి శ్రీనివాస్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు అమరేందర్ రాజు, బాను ప్రకాష్, రామిరెడ్డి , మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్ రెడ్డి, ఎంఇ బస్వరాజు, ఎఇ వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభల్లో గందరగోళం వెల్లువెత్తుతున్న దరఖాస్తులు



**అడ్డాకుల, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పథకాలు పొందడానికి దరఖాస్తు చేసుకోవడానికి తెలంగాణ ప్రభుత్వము ప్రజా పాలనలో భాగంగా గత రెండు రోజుల నుంచి మండల పరిధిలోని గ్రామాలలో నిర్వహిస్తున్న గ్రామసభలలో దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి. అంతే స్థాయిలో మళ్లీ మళ్లీ దరఖాస్తులు కోరుతుండడంతో ప్రజలు గందరగోళానికి గురై అధికారుల తీరును ప్రశ్నిస్తున్నారు. బుధవారం అడ్డాకుల మండల పరిధిలోని బలిదిపల్లిలో నిర్వహించిన గ్రామసభలో కొంత గందరగోల పరిస్థితి నెలకొన్నది. తెలంగాణ ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నాలుగు పథకాలకు ఆయా గ్రామాలలోని రైతు వేదికలో గ్రామ ప్రత్యేక అధికారుల అధ్యక్షతన సభలను నిర్వహిస్తున్నారు. అధికారులు ఊహించిన దాని కంటే గ్రామసభలో దరఖాస్తులు ఎక్కువగా వస్తున్నాయి. మంగళవారం అడ్డాకుల మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామ సభలో దాదాపు 350 మంది ఇందిరమ్మ ఇండ్లకు, 460 మంది రేషన్ కార్డులకు,167 మంది ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు లబ్ధి పొందేందుకు మొత్తం వెయ్యి మంది దరఖాస్తు చేసుకోవడం పథకాలను ఆశిస్తున్న వారి సంఖ్యను తెలియజేస్తుంది. ఈ సందర్భంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిర ఇండ్లకు దరఖాస్తు చేసుకుంటున్నారు.

## అచ్చంపేట మున్సిపాలిటీ అభివృద్ధికి అందరం కలిసి పనిచేద్దాం : ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట మున్సిపాలిటీ అభివృద్ధికి అందరం కలిసి కట్టుగా పనిచేయాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు అధ్యక్షతన కమిషనర్ శ్యాంసుందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ అచ్చంపేట మున్సిపాలిటీ అభివృద్ధికి పట్టణంలో వివిధ వార్డులో పెండింగ్ పనులు అసంపూర్తిగానిలిచిపోయినటువంటి పనులకు నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుండి రెండు కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నాం అని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ కౌన్సిలర్లు తమ వార్డులో ఉన్నటువంటి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి కమిషనర్ మున్సిపల్ చైర్మన్ దృష్టికి తీసుకురావడం జరిగిందని అన్నారు. ఎన్టీఆర్ స్టేడియం మరియు ఆడిటోరియం మొదలైన భవనాలకు నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని పట్టణంలో తాగునీటి సమస్య రాకుండా చూడాలని సంబంధిత శాఖ అధికారుల ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, ఆప్షన్ సభ్యులు నాయకులు కార్యకర్తలు అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

## చేపల విక్రయ వాహనం ప్రారంభిన ఎమ్మెల్యే



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన కోయిలకొండ గ్రామానికి చెందిన మహిళా సమైక్య నుంచి కవితా, శ్రీహరి వీరికి చేపల విక్రయ వాహనం ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి అందించి ప్రారంభించారు. చేపల విక్రయం ద్వారా జీవనోపాధికి చాలా ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో, తాహ శీ ల్దార్ రాజా గణేష్ ఎంపీడీవో కాలప్ప, ఐకెపి ఎపిఎం మల్లేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై విద్యాసాగర్ గౌడ్, రవి నాయక్, పి శేఖర్, యాదవ్ కుమార్, విక్రమ్ గౌడ్, నాగరాజు, రామస్వామి, శివ ముదిరాజు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ

## - రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి చిన్నారెడ్డి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ అని అర్హులైన వారు ఎవరు ఆందోళన పడవలసిన అవసరం లేదని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు అన్నారు మండల పరిధిలోని జయన్న తిరుమలాపురం గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ ప్రజలతో మమేకం కావడానికి క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలు తెలుసుకోవడకీ వాస్తవ పరిస్థితులను గుర్తించడానికే గ్రామసభలు నిర్వహిస్తారని తెలిపారు అర్హులైన లబ్ధిదారులు ఆందోళన చెందవద్దని ప్రతిపక్షాల మాట నమ్మొద్దని చెప్పారు రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ అని రాష్ట్రంలో 40 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామని వివరించారు గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులు అప్పులను సరి చేసుకుంటూ అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డు ఇవ్వబోతున్నామని దీంతోపాటు రేషన్ కార్డులో ఉన్న ప్రతి సభ్యుడికి ఆరు కిలోల సన్నబియ్యం ఇవ్వనున్నట్లు తెలిపారు పథకాలకు లబ్ధిదారుల ఎంపిక రాజకీయాలకు తావు లేకుండా పార్టీలకు అతీతంగా పేదలందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యమన్నారు గతంలో లక్షలాది కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించిన చరిత్ర ఒక కాంగ్రెస్ పార్టీకే ఉందని గుర్తు చేశారు ఈ నాలుగు రోజులపాటు జరిగే ప్రజా పాలన గ్రామ సభలలో ఎవరైనా కొత్తగా రేషన్ కార్డుకి ఇందిరమ్మ ఇండ్లకి దరఖాస్తు పెట్టుకుంటే వాటిని పరిశీలిస్తామని వివరించారు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల వరకు రుణమాఫీని 22 వేల కోట్లతో సరిచేసామని 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు పరులందరికీ అందిస్తున్నామని మహిళలకు ఉచిత ప్రయాణానికి ఆర్టీసీకి ప్రతినెల 300 కోట్లు కడుతున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ తిలక్ రెడ్డి మండల స్పెషల్ ఆఫీసర్ గోవింద్ నాయక్ ఆర్య ప్రసన్న గ్రామ స్పెషల్ ఆఫీసర్ వెంకటేష్ ఏఈ శిరీష ఏపీ నరేందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లాల ప్రవీణ్ కుమార్ రెడ్డి పర్వతాలు తదితరులు ఉన్నారు.

# ఆందోళనకర మధ్యలో గ్రామసభ

## - అధికారులను నిలదీసిన కొన్నూరు గ్రామ ప్రజలు - గ్రామ సభకు తహసిల్దార్ ఎంపీడీవో గైర్హాజరు



**మదనాపురం మేజర్‌న్యూస్:** మదనాపురం మండలం కొన్నూరు గ్రామంలో జరిగిన గ్రామసభ ఆందోళనకర మధ్యలో జరిగింది. సరైన లబ్ధిదారులను ఎంపిక చేయకపోగ ప్రజలు అధికారుల మధ్య రసాభాసా జరిగింది. ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమంలో గాని కౌలు రైతు పరిహారం గాని రేషన్ కార్డు లబ్ధిదారుల ఎంపిక లో సరైన లబ్ధిదారులకు న్యాయం జరగలేదని కొన్నూరు గ్రామ ప్రజలు అధికారులను ప్రశ్నించారు. దారిద్ర రేఖ కు దిగువుగా వారిని ఎంపిక చేయక అధికారులకు ఇష్టం వచ్చినట్లు ఎంపిక చేశారు. సరైన పేదవారికీ ప్రభుత్వ ఫలాలు అందడం లేదు గ్రామసభ జరిగే కార్యక్రమంలో తహసిల్దార్, ఎంపీడీవో ప్రజలకు సమాధానం చెప్పవలసి వస్తుందని హాజరు కాలేదు.గ్రామ పంచాయతీ అధికారులను ఎంపిక ఏ విధంగా చేశారని ప్రజలు అడుగుతే మాకు తెలియదు కలెక్టర్ ఆఫీస్ నుంచి మాకు ఈ లిస్టు వచ్చింది అని అన్నారు. ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకులు యువజన సంఘం నాయకులు గ్రామ పెద్దలు ప్రశ్నించారు. ఇప్పుడు జరిగిన లబ్ధిదారుల ఎంపికను తక్షణమే ఆపి సరైన వారికి ప్రభుత్వ ఫలాలు అందించాలని పేద ప్రజలకు న్యాయం చేయవలసిందిగా గ్రామ పెద్దలు, నాయకులు కోరారు.

## విద్యార్థులు సొంతంగా ఆలోచించడం, నిరంతర సాధన మరవకూడదు - డిఇఓ రమేష్ కుమార్



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** పదో తరగతి పరీక్షలకు మరో 55 రోజుల కాలం మిగిలి ఉందని పరీక్షలలో విద్యార్థులు విజయం సాధించేలా ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి నిలపాలని, జిల్లాలో పదో తరగతిలో ఏ ఒక్క విద్యార్థి అనుత్తీర్ణత కాకుండా వారిని పరీక్షలకు సన్నద్ధం చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ ఆదేశించారు. బుధవారం తాడూరు మండలంలోని పాపగల్ ప్రాథమికోన్నత, సిర్సవాడ, ఇంద్రకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను డీఈఓ రమేష్ కుమార్ ఆకస్మికంగా సందర్శించారు. పదో తరగతి విద్యార్థుల సామర్థ్యాలను డిఇఓ పరిశీలించాలి. ప్రతి విద్యార్థి ప్రతి సబ్జెక్టులో తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులందరూ నిరుపేద కుటుంబాల విద్యార్థులే ఉంటారని, వీరికి నాణ్యమైన విద్యను అందించే బాధ్యత ప్రతి ఉపాధ్యాయుడిపై ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. జీవితంలో ఏదైనా సాధించాలంటే చదువు అన్నింటికి మూలమన్నారు. పరీక్షలకు ఏ విధంగా సన్నద్ధం కావాలనే దానిపై వివరించారు. ప్రతి విద్యార్థి పట్టుదలతో సాధన చేస్తే ఏదైనా సాధ్యమని పేర్కొన్నారు. మధ్యాహ్న భోజనాన్ని ఉపాధ్యాయుల హాజరు విద్యార్థుల హాజరు రిజిస్టర్లను డిఈఓ పరిశీలించారు. ఇంద్రకల్ పాఠశాలలో కొనసాగుతున్న పాఠశాల క్రీడలను డిఇఓ పరిశీలించి, విద్యార్థులను అభినందించారు. క్రీడల్లో సైతం విద్యార్థులు రాణించాలని సూచించారు. డిఇఓ వెంట మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు శేఖర్ బాబు తదితరులు ఉన్నారు.

## న్యాయస్థానాలలో అమలు అవుతున్న ఉచిత న్యాయ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా ప్రధాన న్యాయమూర్తి, ఎం ఆర్ సునీత



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి లో బాలల న్యాయ స్థానంలో ( ఉచిత న్యాయ సేవల విభాగం ) లీగల్ ఎయిడ్ క్లినిక్ ను ప్రారంభించి మాట్లాడిన ఎం ఆర్ సునీత బాలల న్యాయ స్థానంలో ప్రత్యేకంగా మైనర్ పిల్లల కోసం ఉచిత న్యాయ సేవలను అందించేందుకు ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేశామని వివరించారు. వనపర్తిలో ప్రతి బుధవారం బాలల న్యాయస్థానం కొనసాగిస్తున్నట్లు వివరించారు. బాలల న్యాయస్థానం న్యాయమూర్తిగా వై జానకి మరియు సభ్యురాలుగా గిరిజా ప్రీతి రాజేశ్వర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా, పానల్ అడ్వకేట్ దేగల కృష్ణయ్య మరియు శ్రీనివాస్ రెడ్డి, మదిలేట్టి పానల్ లీగల్ వాలంటరీస్ గా వ్యవహరిస్తారు. ఎన్ బాల నాగయ్య చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్, కే ప్రవీణ్ కుమార్ అడ్వకేట్ తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్, రాజాపూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : ఊట్కూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757